నవతెలంగాణ
1
మెదక్
గురువారం | 30 మే 2024 | www.navatelangana.com

బాలరత్నాలు పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాదులో జరుగుతున్న బాలసాహిత్య సమ్మేళనంలో సిద్దిపేటకు చెందిన బాల సాహితీవేత్త పెందోట వెంకటేశ్వర్లు రచించిన బాలరత్నాలు పుస్తకావిష్కరణ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ మాట్లాడుతూ సిద్దిపేట బాలసాహిత్య అడ్డా అని అన్నారు. పుస్తకావిష్కరణలో రాష్ట్ర స్థాయి బాలసాహితీవేత్తలు వేదాంతసూరి, పైడిమర్రి రామకృష్ణ, ఎన్నవెల్లి రాజమౌళి, ఉండ్రాళ్ళ రాజేశం, అమరవాది నీరజ, పుప్పాల కృష్ణమూర్తి, కాంతికృష్ణ, కొమటిరెడ్డి బుచ్చిరెడ్డి, జానకిరామ్, షెపి, కూచిమంచి నాగేంద్ర, ఎడ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

కార్మికులకు అండగా సీఐటీయూ

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి
నవతెలంగాణ-సిద్దిపేట



కార్మికులకు ప్రతి విషయంలో అండగా సీఐటీయూ నిలుస్తుందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి స్పష్టం చేశారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ కార్మికుల ఉద్యోగ భద్రత నుంచి మొదలుకొని పదోన్నతుల వరకు వివిధ సందర్భాలలో వచ్చే సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న కార్మికుల కోసం సీఐటీయూ పని చేస్తుందన్నారు. కార్మిక చట్టాలపైన అవగాహన కల్పిస్తున్నదని ఆయన తెలిపారు. దేశవ్యాప్త ఉద్యమాల ద్వారా కార్మికుల మధ్య ఐక్యమత్యాన్ని తీసుకు వస్తున్నదన్నారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలపై చర్చలు జరుపుతూ, భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తూ, కార్మికులను చైతన్యం చేస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే కార్మిక వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు అడ్డుకుంటూ కార్మికుల పక్షాన నిలుస్తున్నది. కార్మికులందరికీ సిఐటియు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

నెమలికి పోస్ట్‌మార్టం నిర్వహించిన పశు వైద్యాధికారి



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామ శివారులోని ఇండియన్ గ్యాస్ గోదాం ప్రక్కన ఆడ నెమలి విషపూరిత నీటిని త్రాగడం వలన మరణించిందని పశు వైద్య అధికారులు వెల్లడించారు. అటవీశాఖ విజ్ఞప్తి మేరకు మండల పశు వైద్యాధికారి డాక్టర్ పుట్ట రాంరెడ్డి, పశు వైద్య సిబ్బంది బండి బాలరాజు చనిపోయిన నెమలికి పోస్టుమార్టం నిర్వహించారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

నవ తెలంగాణ-కొండపాక



బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కుకునూర్ పల్లి ఎస్ఐ పి శ్రీనివాస్ తెలిపిన కథనం ప్రకారం కుకునూర్ పల్లి మండలం మెదిన్ పూర్ గ్రామానికి చెందిన కిష్టపురం నర్సయ్య(65) మీ సేవలో పని నిమిత్తం కుకునూర్ పల్లి రాగ మీ సేవ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో హైదరాబాదు నుంచి సిద్దిపేట వైపు వస్తున్న ఆర్‌టిసి బస్సు అతివేగంగా నర్సయ్యని ఢీకొట్టడంతో నర్సయ్య కాళ్లకు, చేతులకు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. బస్సు టైరు కడుపుపై నుంచి వెళ్లడంతో పేగులు బయట పడ్డాయి. క్షతగాత్రుడిని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కొండపాక ఎంపీపీగా మంచాల అనసూయ

ఎంపీపీ స్థానం కాంగ్రెస్ కైవసం



నవ తెలంగాణ-కొండపాక

కొండపాక మండల పరిషత్ అధ్యక్షురాలు ర్యాగళ్ల సుగుణపై గత నెలలో జరిగిన విశ్వాసం నెగ్గడంతో బుధవారం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి, అడిషనల్ డీఆర్‌డీఏ పిడి బాలకృష్ణ నేతృత్వంలో కొండపాక ఐఒసి సమావేశ మందిరంలో నూతన ఎంపీపీ స్థానానికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 13 మంది ఎంపీటీసీలకుగాను పదిమంది ఎంపీటీసీలు, ఒక కొఆప్షన్ మెంబర్ హాజరై కొండపాక ఎంపీటీసీగా గెలిచిన మంచాల అనసూయను ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారి ఎంపీపీకి నియామక పత్రం అందజేసి ఆమెతో ప్రమాణ స్వకారం చేయించారు. కాగా గతంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ఎంపీటీసీలు సైతం కొంతమంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, అదే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీ అభ్యర్థి మంచాల అనసూయ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ ఎంపీపీ స్థానం కాంగ్రెస్ ఖాతాలోకి చేరింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తన ఎన్నిక కోసం సహకరించిన ఎంపిటిసిలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ దంపతులను పలువురు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

జిల్లా వ్యవసాయాధికారి సస్పెండ్


నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి డి.శివప్రసాదును సస్పెండ్ చేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులను విడుదల చేసినట్లు సమాచారం. సిద్దిపేట జిల్లాలోని వ్యవసాయ శాఖ మహిళా ఉద్యోగుల పట్ల దురుసుగా మాట్లాడటంతో ఆమె గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కమిషనర్‌కు ఫిర్యాదును బదిలీ చేయగా, బుధవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. పై విషయాన్ని కలెక్టర్ కార్యాలయ అధికారులను అడగగా సస్పెండ్ నిజమేనని తెలిపారు.

ఎన్నికల నియమావళికి లోబడి రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

కలెక్టర్ రాహుల్ రాజ్
నవతెలంగాణ-మెదక్



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎన్నికల నియమావళికి లోబడి నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళికి లోబడి వేడుక నిర్వహించాలని, తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడి 2024 దశాబ్ధ సంవత్సరం కావడంతో జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాక ఆవిష్కరణ గావించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచుల పాలన ముగిసిన సందర్భంగా ప్రత్యేక అధికారుల ద్వారా పతాకావిష్కరణ ఉంటుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ కాంతులతో అలంకరణ చేయాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో అందరిని ఆహ్వానించాలని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఎవరు ప్రవర్తించవద్దని సూచించారు. ఎమ్మెల్యేలు, మేయర్‌లు, జెడ్పి చైర్‌పర్సన్‌లు, చైర్‌పర్సన్ మున్సిపల్ చైర్‌పర్సన్‌ల కార్యాలయాల అధిపతులు వంటి ప్రముఖులందరూ తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించాలని తెలియజేశారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎలాంటి రాజకీయ ఉపన్యాసాలకు అవకాశం లేదన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు జూన్ 2న సెలవు లేదన్నారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జూన్ 2న ఉదయం 9 గంటలకు కలెక్టర్ చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ చేయనున్నారు.



సీఐటీయూ జెండా.. కార్మికులకు అండ

- 54 ఏళ్లుగా కార్మిక వర్గ పోరాటాలకు మార్గదర్శి
- ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తరించిన సంఘం అనేక
- యూనియన్ నాయకత్వంలో మెరుగైన వేతన ఒప్పందాలు
- మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు
- కంపెనీల్లో గుర్తింపు ఎన్నికల్లో విజయబావుట
- సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యపై పోరాటాలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సెంటర్ ఆఫ్ ఇండియా ట్రేడ్ యూనియన్(సీఐటీయూ) దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా ఉంది. 1970 మే 20-30లో కల్‌కత్తలో జరిగిన ఆవిర్భవ మహాసభల నుంచి నేటి వరకు 54 సంవత్సరాలుగా కార్మిక వర్గ పోరాటాలకు మార్గదర్శిగా కొనసాగుతుంది. దోపిడి రహిత సమాజ నిర్మాణం కోసం, కార్మిక వర్గ పక్షపాతిగా సమరశీల పోరాటాలకు నాయకత్వం వహిస్తోంది. స్వతంత్ర కార్యాచరణతో పాటు ఐక్య పోరాటాలను సమ్మిళితం చేస్తూ పీడిత వర్గ ప్రజలకు అండగా నిలుస్తున్న సీఐటీయూ జెండా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తరించింది. అనేక కంపెనీల్లో విజయబావుట ఎగరవేస్తోంది. మెరుగైన వేతన ఒప్పందాలు చేస్తోంది. ఆశాలు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజనం, హమాలీ, భవన నిర్మాణ, ట్రాన్స్‌ఫోర్స్, గ్రామ, మున్సిపాలిటీ, మిషన్ భగీరథ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తోంది.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఉమ్మడి మెదక్ జిల్లాలో సీఐటీయూ బలమైన కార్మిక సంఘంగా ఉంది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో 1500కు పైగా ఉన్న భారీ, మధ్యతరహా పరిశ్రమల్లో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులను సంఘటితం చేస్తోంది. ఆయా పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాల పెంపుతో పాటు ఇతర సదుపాయాల కల్పన కోసం ప్రతిష్టాత్మకమైన ఒప్పందాలు చేస్తోంది. అనేక భారీ పరిశ్రమల్లో సీఐటీయూ గుర్తింపు సంఘంగా ఉంది. మహీంద్రా ట్రాక్టర్, మహీంద్రా ఎడీలో జరిగిన ఎన్నికల్లో వరుస విజయాలు సాధిస్తోంది. తోషిబా, కిర్బీ, అగర్వాల్ రబ్బర్, శాండ్విక్, గజ్వేల్‌లోని రాణే వంటి కంపెనీల్లో గెలుస్తూ వస్తోంది. సీఐటీయూ బలంగా ఉన్న అనేక కంపెనీల్లో మెరుగైన వేతన ఒప్పందాలు చేస్తూ కార్మికుల జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతోంది. సీబీఎల్ బీర్ కంపెనీల్లో పాతికేళ్లుగా ఒకే గుర్తింపు పొందిన యూనియన్‌గా ఉంటూ వస్తోంది. ప్రతిష్టాత్మకమైన వేతన ఒప్పందాలు చేసింది. శాండ్విక్‌లోనూ దశాబ్దాల కాలంగా గెలుస్తూ రావడమే కాకుండా గొప్ప వేతన ఒప్పందాలు చేసింది. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న చుక్క రాములును ఆయా కంపెనీల్లో కార్మికులు ఓట్లేసి గెలిపిస్తున్నారు. కార్మికుల పక్షాన నికరంగా నిజాయితీగా నిబద్ధతతో పనిచేస్తూ లక్షలాది మంది కార్మికుల ఆధరణ చూరగొంది. జహీరాబాద్, కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి, పటాన్‌చెరు, ఆర్సీపురం, గుమ్మడిదల, జిన్నారం, ఐడీఎబొల్లారం, బొంతపల్లి, పాశమైలారం, హత్నూర, మెదక్, నర్సాపూర్, చిన్న శంకరంపేట, చేగుంట, తూప్రాన్, మనోహరబాద్, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, జోగిపేట, నారాయణఖేడ్ వంటి ప్రాంతాల్లో కార్మికుల పక్షాన సీఐటీయూ నిలబడుతుంది.

అనేక రంగాలకు విస్తరించిన సీఐటీయూ

ఉమ్మడి మెదక్ జిల్లాలో పరిశ్రమల్లోనే కాకుండా అనేక రంగాల్లో సీఐటీయూ విస్తరించింది. ముఖ్యంగా అంగన్వాడీల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక సమ్మె పోరాటాలు నడిపింది. మూడు జిల్లాల్లోని అంగన్వాడీలందర్నీ సమ్మె పోరాటాలకు తేగలిగింది. తెలంగాణ పేరిట ఏర్పడిన అంగన్వాడీ యూనియన్ సైతం సీఐటీయూలో కలిసిపోయింది. వైద్య రంగంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలివ్వాలని, ఇతర సమస్యల్ని పరిష్కరించాలని పోరాడుతోంది. మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం కాకుండా కనీస వేతనాలివ్వాలని కొట్లాడుతోంది. మూడు జిల్లాల్లోనూ కార్మికులంతా సీఐటీయూ నాయకత్వంలోనే పోరాడుతున్నారు. ట్రాన్స్‌పోర్ట్ రంగానికి చెందిన వివిధ వాహన డ్రైవర్లు, యజమానుల్ని ఐక్యం చేసి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మోటర్ వాహన చట్టాలకు వ్యతిరేకంగా పోరాడింది. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బస్సు యాత్ర మూడు జిల్లాల్లో జయప్రదంగా సాగింది. ఆటో కార్మికుల్ని సమీకరించింది. కొన్ని పంప్‌హౌస్‌లకే పరిమితమైన మిషన్ భగీరథ కార్మికులు మూడు జిల్లాల్లోని అన్ని చోట్ల పనిచేస్తున్న కార్మికులు సీఐటీయూ జెండా కిందికి వచ్చారు. భవన నిర్మాణం, హమాలీ రంగంలోనూ విస్తరించింది. మూడు జిల్లాల్లో ఉన్న గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికుల వేతనాలు, ఇతర సదుపాయాల కోసం అనేక ఆందోళనలు చేసింది.

లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాటం

: చుక్క రాములు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాల్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చింది. దేశ వ్యాప్తంగా చేపట్టిన సమ్మెను సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ జయప్రదమైంది. కేంద్ర ప్రభుత్వం అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాల్ని ప్రతిఘటిస్తూ దేశ, రాష్ట్ర స్థాయిలో చేపట్టిన పోరాటాలు ఉమ్మడి మెదక్ జిల్లాల్లో కార్మిక వర్గం నుంచి అనూవ్య స్పందన కనిపించింది. మతం, కులం పేరిట కార్మిక వర్గంలో చీలిక తెచ్చి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధిపొందేందుకు బీజేపీ చేసిన ప్రయత్నాల్ని తిప్పిగొడుతూ కార్మికుల్ని చైతన్యం చేస్తూ లౌకిక విధానం, ప్రజా స్వామ్యం, రాజ్యాంగ రక్షణ కోసం సీఐటీయూ నిలబడింది. ఆర్థిక పోరాటాలు చేస్తునే సామాజిక కార్యక్రమాలు చేశాం. రాబోయే కాలంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడాలి.

ఐక్య పోరాటాలే శరణ్యం

: బి.మల్లేశం, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనురిస్తున్న కార్మిక వ్యతిరేక, మతోన్మాద విధానాల్ని తిప్పికొట్టేందుకు ఐక్య పోరాటాలే శరణ్యం. రాబోయే కాలంలో కార్మికవర్గం మరింత చైతన్యవంతంగా ఐక్యంగా పోరాడాలి. బీజేపీ పదేళ్ల పాలనలో కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా అనేక విధానాలు అనుసరించింది. కనీస వేతనాల్లేకుండా చేసింది. కనీసం యూనియన్ పెట్టుకునే హక్కును సైతం కాలరాస్తోంది. 12 గంటల పని విధానం అమలు చేస్తూ కార్మికుల్ని శ్రమ దోపిడికి గురి చేస్తుంది. ధరల పెరుగుదల ప్రభావం కార్మిక వర్గంపై తీవ్రంగా పడింది. వేతనాలు పెరకపోగా ధరలు విపరీతంగా పెరుగుతుండడంతో కార్మికులు కనీసం రెండు పూటలు తినే పరిస్థితిలేకుండా పోతుంది. సీఐటీయూ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా గురువారం కేవల్ కిషన్ భవన్‌లో 'సరళీకృత ఆర్థిక విధానాలు-సవాళ్లు-కార్మికవర్గం కర్తవ్యం' అనే అంశంపై సెమినార్ నిర్వహించనున్నాం.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు

: జి.సాయిలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి



కార్పొరేట్లకు లాభాలు తెచ్చిపెట్టేలా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అనురిస్తుంది. మోడీ అధికారంలోకి వచ్చాక సంఘటిత, అసంఘటిత కార్మికుల జీవితాలు మరింత దుర్భరంగా మారాయి. వందేళ్ల క్రితం పోరాడి సాధించుకున్న హక్కుల్ని కాలరాశారు. స్కీమ్ వర్కర్లు, ట్రాన్స్‌పోర్ట్, మిషన్ భగీరథ, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై సీఐటీయూ రాజీలేని పోరాటాలు చేస్తోంది. మరో పక్క జిల్లాలో మెడికల్ క్యాంపులు, రక్తధానం, సమ్మర్ క్యాంప్, ఆటల పోటీలు, సదస్సులు, సెమినార్లు ఇలా అనేక కార్యక్రమాల్ని చేపట్టింది.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

- బడిబాటకు సన్నద్ధం కావాలి
- అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- పాఠశాలలు తెరిచే నాటికి యూనిఫామ్ సిద్ధం చేయాలి
- పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ జిల్లాలకు సరఫరా
- జిల్లా కలెక్టర్లతో సెల్ కాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-మెదక్

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేష్ గౌడ్ సూచించారు. బుధవారం సెల్ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లకు ఈ విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాల అమలు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతుల పనుల పురోగతి, పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి అందివ్వటం, బడిబాట కార్యక్రమం నిర్వహణ, సంబంధిత విషయాల పై పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలనే లక్ష్యంతో అధికారులు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాలల్లో ఉండాలి, వారికి విద్య అందాలనే దృఢ సంకల్పంతో అంకుటిత దీక్షతో పనిచేయాలని చెప్పారు. పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, సరఫరా విధానాన్ని విద్యాశాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తులు త్వరితగతిన మహిళా సంఘాల ద్వారా కుట్టించి నిర్దేశిత గడువు తేదీలోగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తు పనులు జిల్లాల వారిగా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బడిబాట కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడానికి మూడు కేటగిరీలు వారీగా విద్యార్థిని విద్యార్థులను గుర్తించాలని బడులు తెరిచే సమయానికి అంతా సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కాన్ఫరెన్స్ మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. ఏకరూపు దుస్తుల విషయంలో జిల్లాకు ఇచ్చిన 78,000 లక్ష్యంగా మహిళ స్వశక్తి సంఘాల 900 టైలర్స్ కుట్టు పని నడుస్తుందన్నారు. మహిళా సంఘాలు 900 మంది దర్జీలను ఏర్పాటు చేసుకుని ప్రతిరోజు 9000 యూనిఫార్మ్ కుట్టే విధంగా చర్యలు చేపట్టాలని సమయం దగ్గర పడుతున్నందున త్వరితగతిన యూనిఫార్మ్ అందివ్వాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా పాలన యంత్రాంగం సందర్శించి పూర్తయ్యేలా చర్యలు చేపట్టామని పంచాయతీ సెక్రటరీలు మండల విద్యాశాఖ అధికారుల సమన్వయ సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆ సమావేశంలో ఈ విద్యా సంవత్సరం చేపట్టబోయే విధివిధానాలపై చర్చించి బడిబాట కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందించడం జరుగుతుందని చెప్పారు. విద్యా విధానాలను ప్రతిరోజు చేపట్టబోయే కార్యక్రమాలను వాట్సాప్ గ్రూప్‌లో పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాయి కృష్ణ హాస్పిటల్‌లో గర్భిణి మృతిపై కొత్తకోణం

- కుట్లు వేయకుండా పంపడంతోనే రక్తస్రావంతో మృతి
- మృతురాలి బంధువుల ఆరోపణ
- సాయి కృష్ణ హాస్పిటల్ ముందు ధర్నా
- డాక్టర్ కృష్ణవేణి పై హత్యా నేరం కేసు నమోదు చేయాలని డిమాండ్



నవతెలంగాణ-రామాయంపేట

సాయి కృష్ణ హాస్పిటల్‌లో గర్భిణీకి ప్రసవం చేస్తున్న సమయంలో తల్లి బిడ్డ మృతి చెందిన సంఘటనలో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది. మృతురాలు ఎస్తర్ కుటుంబ సభ్యుల కథనం ప్రకారం రామాయంపేట పట్టణానికి చెందిన తుడుం ఎస్తర్‌కు సాయి కృష్ణ హాస్పిటల్‌లో డాక్టర్ కృష్ణవేణి ప్రసవం చేస్తున్న సమయంలో చిన్న సర్జరీ జరిగింది. ప్రసవంలోనే బిడ్డ మృతి చెందడంతో, ఎస్తర్ డాక్టర్‌పై తీవ్ర అసహనం వ్యక్తం చేసిందని, దీంతో కోపంలో డాక్టర్ కృష్ణవేణి, చేసిన సర్జరీకి కుట్లు వేయకుండా హైదరాబాద్ పంపించిందని ఎస్తర్ కుటుంబ సభ్యులు ఆరోపించారు. అందువల్లే తీవ్ర రక్తస్రావం జరిగి ఆమె మరణించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

డాక్టర్ కృష్ణవేణినీ హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలి

- కుటుంబ సభ్యుల డిమాండ్

ప్రసవం సమయంలో ఎస్తర్ పట్ల డాక్టర్ కృష్ణవేణి నిర్లక్ష్యంగా వ్యవహరించి కుట్లు వేయకుండా హైదరాబాద్ పంపించేయడంతోనే రక్తస్రావం జరిగి ఆమె మృతి చెందినందున డాక్టర్ కృష్ణవేణిపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని ఎస్తర్ కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించి ఆసుపత్రికి, డాక్టర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అవసరమైతే తిరిగి పోస్టుమార్టం నిర్వహించాలని వారన్నారు. ఈ మేరకు రామయంపేట పోలీస్ స్టేషన్‌లో, జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో డాక్టర్ కృష్ణవేణిపై ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. కుట్లు వేయకుండా చికిత్స నిమిత్తం హైదరాబాద్ పంపిన విషయమై మండల వైద్యాధికారి హరిప్రియను వివరణ కోరగా, ఈ విషయం తమ దృష్టికి కూడా వచ్చిందని డాక్టర్‌ను ఈ విషయమే ప్రశ్నించగా పేషెంట్ సహకరించకపోవడం వల్ల కుట్లు వేయలేదని డాక్టర్ కృష్ణవేణి తెలిపినట్లు ఆమె వివరించారు. పూర్తి నివేదిక జిల్లా వైద్యాధికారులకు పంపామని ఆమె అన్నారు.

అర్ధరాత్రి టాస్క్ ఫోర్స్ అధికారుల దాడి

అక్రమ మట్టి రవాణా వాహనాల పట్టివేత
నవతెలంగాణ-బెజ్జంకి



మండలంలో అర్ధరాత్రి అక్రమ దందాలపై టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆకస్మికంగా దాడి చేశారు. మంగళవారం మండల పరిధిలోని చీలాపూర్ గ్రామ శివారు నుంచి మండల కేంద్రంలోని వెంచర్‌కు అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలపై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేసి జేసీబీని, టిప్పర్లను పట్టుకున్నారు. పట్టుబడిన వాహనాలను టాస్క్‌ఫోర్స్ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు చట్టపరమైన చర్యల నిమిత్తం తరలించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



మండల పరిధిలోని గాగిల్లపూర్ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుంచి అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషనుకు తరలించినట్టు బుధవారం ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.

అక్రమ దందాలపై అధికారుల కంటి తడుపు

గత కొద్ది నెలలుగా మండలంలో అక్రమ ఇసుక, మట్టి దందా జోరుగా సాగుతున్నా సంబంధిత అధికారులు కంటి తడుపు చర్యలకు పాల్పడుతున్నారనేది అక్షరాల నిజం. విధులు నిర్వర్తించే బ్లూకోల్ట్ పోలీసులు రాత్రి సమయంలో ఇసుక అక్రమ రవాణదారులకు వత్తాసు పలుకుతూ డయల్ 100కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గాగిల్లపూర్ గ్రామస్తులు వాపోతున్నారు. పోలీసులు అక్రమ ఇసుక వాహనాలను పట్టుకొని జరిమానాతో సరిచేస్తుండడంతో అక్రమార్కులు యథావిధిగా ఇసుక రవాణాను సాగిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండతోనే విచ్చలవిడిగా మట్టి దందా సాగిస్తున్నామని ఏ అధికారులు మమ్మల్ని, ఏమి చేయలేరనే దీమాను మట్టి రవాణాదారులు పలువురి వద్ద వ్యక్తం చేయడం చర్చనీయాంశం.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మద్దూరు

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మద్దూరు ఎస్సై షేక్ యూనిస్ అహ్మద్ అలీ, ఏవో రామకృష్ణలు హెచ్చరించారు. మద్దూరు, దూల్మిట్ట, మండలంలోని మద్దూరు, రేబర్తి, బైరాన్ పల్లి, గ్రామాలలో ఎరువుల దుకాణాలను పోలీస్ వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎరువుల దుకాణాల్లో ఉన్న స్టాక్ నిల్వలను, దుకాణదారుల లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎరువుల దుకాణంలో నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాక్ ధరల పట్టికలు నోటీస్ బోర్డ్‌లో ప్రదర్శించాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే క్రమంలో డీలర్ల వద్ద నుంచి రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని రైతులకు వారు సూచించారు. విత్తనాల కొనుగోలుపై వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు రైతులను చైతన్య పరుస్తున్నారని వారు పేర్కొన్నారు. ఎవరైనా బయట వ్యక్తులు నకిలీ విత్తనాలు లూజ్. సీడ్ అమ్మినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాకేష్, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
గురువారం | 30 మే 2024 | www.navatelangana.com

జోగిపేటలో టీపీటీఎఫ్ జెండావిష్కరణ



నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన (టీపీటీఎఫ్) దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం అందోల్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్‌సి భవనం ముందు మండల శాఖ అధ్యక్షులు పి.చంద్రప్రకాష్ జెండా ఆవి ష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఆరేం డ్లుగా టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టడం లేదని తక్షణమే ప్రభుత్వం వాటిని చేపట్టాలని కోరారు. జీపిఎఫ్ పార్ట్ ఫైనల్, రుణాలు, ఫైనల్ పేమె ంట్‌లు వెంటనే విడుదల చేయాలని, పాఠశాలలో స్క్రావెంజర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ సెల్ కన్వీనర్ సాయిలు చారి, మండల ప్రధాన కార్యదర్శి ఎండి. సర్ఫరాజ్ అలీ, ఉపాధ్యక్షులు అబ్దుల్ అజీమ్, జిల్లా కౌన్సిలర్ చంద్రశేఖర్, సూర్యనారాయణ, ఆత్మబంధవ్ తదితరులు పాల్గొన్నారు.

రాయిపల్లిలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-మనూర్

మండలంలోని రాయిపల్లిలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. అలాగే ఎస్‌బీఐ సేవ ఫౌండేషన్ ఆధ్వం ్యంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ కోచిం గ్ సెంటర్‌ను ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమాలకు నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంచందర్, ఎంపీటీసీ దొందిరావు తదితరులు పాల్గొన్నారు.



అడ్మిషన్ల కోసం వస్తే పట్టించుకోవట్లేదు

- కోహిర్ ప్రభుత్వ కళాశాల తీరుపై విమర్శలు
- పొద్దటి నుంచి సాయంత్రం వరకు వేచి ఉన్నా గేటు లాక్ తీయట్లేదు.. అడ్మిషన్స్ తీసుకోవట్లేదు

నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని కోహిర్ ప్రభుత్వ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం కోహిర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరిట వారం రోజుల క్రితం ఓ ప్రకటన జారీ అయింది. దాంతో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఉర్దూ, తెలుగు మీడి యాల్లో ప్రవేశాల కోసం కోహిర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు నిత్యం కళాశాలకు వస్తున్నారు. అయితే కళాశాలకు మాత్రం గేట్లు లాక్ వేసి ఉండటం.. అడ్మిషన్లు తీసుకోకపోవడం పట్ల విద్యార్థులు, వారితో వచ్చిన తల్లిదండ్రులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. పొద్దుటి నుంచి సాయంత్రం వరకు వేచి చూసినా.. అడ్మిషన్లు మాత్రం తీసుకోవడం లేదంటూ వారు మండిపడుతున్నారు. ప్రయివేట్ కళాశాలలు పోటీపడి మరీ విద్యార్థుల నుంచి అడ్మిషన్ల తీసుకుంటుంటే.. స్వయంగా విద్యార్థులే ప్రవేశాల గురించి కళాశాలకు వస్తున్నా సదరు ప్రిన్సిపాల్, సిబ్బంది పట్టించుకోకపోవడం గమనార్హం. కాగా గత్యంతరం లేని పరిస్థితుల్లో ఇప్పటికే కొందరు తెలుగు మీడియం విద్యార్థులు ప్రయివేట్ కళాశాలల్లో ప్రవేశాలు పొందగా, ఉర్దూ మీడియం విద్యార్థులు జహీరాబాద్ ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కోహిర్ ఎంపీటీసీ-2 ప్రతినిది అబ్దుల్ హన్నాన్ జావిద్ మాట్లాడుతూ.. పది రోజుల క్రితం కోహిర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు తీసుకుంటున్నట్టు ప్రిన్సిపాల్ పేరు మీద సామాజిక మాధ్యమాల్లో పాంప్లెంట్లు షేర్ చేశారని, ఇప్పటి వరకు ఆ ప్రకటన కార్యరూపం దాల్చలేదన్నారు. ఇప్పటికైనా కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది నిర్లక్ష్యం వీడి అడ్మిషన్లు తీసుకోవాలన్నారు. పది రోజులుగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం విద్యార్థులు కళాశాల చుట్టూ తిరుగుతున్నారని.. ఇప్పటికైనా ప్రిన్సిపాల్, సిబ్బంది స్పందించి అడ్మిషన్లు చేపట్టాలని కోరారు.

అప్రకటిత విద్యుత్ కోతలు!

- సమాచారం ఇవ్వకుండా గంటల తరబడి కరెంట్ కట్ చేస్తున్న అధికారులు
- సబ్‌స్టేషన్లకు, సిబ్బందికి ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదు
- స్థానికుల ఆరోపణలు..



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని చాలా మండలాల్లో అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు సతమతమవుతున్నారు. విద్యుత్ సరఫరాను నిలిపి వేసే ముందు ఒకరోజు ముందు.. ఫలానా కారణాలతో సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఆ శాఖకు సంబంధించిన అధికారులు వినియోగదారులకు తెలియజేయాలి అన్న అంశాన్నే మరిచిపోయి.. ఇష్టారీతిగా కరెంట్‌ను కట్ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్, ఝరాసంగం న్యాల్కల్, మొగుడంపల్లి జహీరాబాద్ మండలాల్లో విద్యుత్ సరఫరాను కనీస సమాచారం లేకుండా గంటల తరబడి తొలగిస్తున్నారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ పోయిన తర్వాత సంబంధిత సబ్ స్టేషన్లకు సిబ్బందికి ఫోన్‌లు చేసినా.. లిఫ్ట్ చేయడం లేదని.. ముందస్తు సమాచారం కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చినుకు పడితే, ఈదురుగాలి వీస్తే చాలు కరెంట్ కట్ అవుతుందని మండిపడుతున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఏ క్షణం విద్యుత్‌ను తీయాలన్నా.. విద్యుత్ నూతన మీటర్లను బిగించేందుకు ఎల్సీ తీసుకోవాలన్న సాయంత్రం నాలుగు గంటల నుండి అరగంట మాత్రమే ఎల్సీ సమయం ఇచ్చేవారు. గతంలో ఎప్పుడూ వర్షాలు కురిసినా.. విద్యుత్ ప్రమాదాలు జరిగినా, ఈదురు గాలులతో చెట్లు తెగిపడినా రాత్రికి రాత్రే మరమ్మతులు చేసి.. విద్యుత్ సరఫరా చేసేవారని పలువురు చెబుతున్నారు. కానీ నేడు విద్యుత్ అధికారులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా గంటల తరబడి సరఫరాను నిలిపివేస్తున్నదన్నారు. ఇటీవలే శాఖాపూర్, అల్గోల్, హుగ్గెల్లి, బూచినల్లి, సత్వార్ మాడికి గ్రామాల్లో 12 నుండి 14 గంటల పాటు నిరంతరంగా విద్యుత్‌ను నిలిపివేయడంతో ఆయా గ్రామాల ప్రజలు, వినియోగదారులు లబోదిబమంటూ పాలకుల వద్దకు వెళ్లారు. ఒకవైపు ఎండలు మండిపోతుంటే.. మరోవైపు అధి కారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగించడం పట్ల వినియోగదారులు తీవ్ర ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. రోజుకో రకమైన మరమ్మత్తులంటూ అధికారులు 14 గంటల నుండి 15 గంటల వరకు ఏకతాటిగా విద్యుత్ సరఫరా నిలిపి వేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. జహీరాబాద్ పట్టణంలో కూడా అప్రకటితంగా కరెంట సరఫరా నిలిపివేయడంతో వెల్డింగ్ దుకాణాల యజమానులు విద్యుత్ ఆధారిత లైట్ మిషన్ నిర్వాహకులు, కోళ్ల ఫామ్‌ల యజమానులు, మిల్క్ చిల్లింగ్ సెంటర్ల నిర్వాహకులు తీవ్ర అవస్థలకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెల్డింగ్ దుకాణాలు కగ్ దుకాణాల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. కోతల్లేని కరెంట్ ఇవ్వాలని కోరుతున్నారు.

ఈ విషయమై విద్యుత్ శాఖ ఏడి అశోక్ కుమార్‌ను వివరణ కోరగా.. విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతున్న మాట వాస్తవమే అన్నారు. ఈదురు గాలులు వీయడంతోనే ఈ సమస్య వస్తున్నదన్నారు. మునుముందు సమస్య రాకుండా చర్యలు చేపడతామన్నారు.



విత్తన కొనుగోలులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-మనూర్

విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు జాగ్రత్తలు తీసుకుని.. నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారి సాయి కిరణ్ రెడ్డి అన్నారు. మండలంలోని దుదాగొండ గ్రామంలో రైతులకు బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. విత్తనాలు, ఎరువులు, పిచికారి మందులు కొనుగోలు చేస్తే.. తప్పకుండా వాటికి రసీదు తీసుకోవాలన్నారు. భూమిలో తేమ ఉంటేనే విత్తనాలు నాటుకోవాలన్నారు. ప్రభుత్వం అనుమతి ఉన్న దుకాణంలోనే కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయ అధికారులు బి.మహేష్ సంగమేశ్వర్, ప్రవీణ్ కుమార్‌లు రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించారు. రైతులకు వ్యవసాయం సాగు పైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి

- అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పనులు నాణ్యతతో ఉండాలి
- పాఠశాల ప్రారంబం నాటికి పనులు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-జహీరాబాద్

పాఠశాలల ప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ పాఠశాలల్లోని పనులన్నింటినీ పూర్తిచేసి.. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని హుగ్గెలి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పస్తాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో విద్యార్థులు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం చేపట్టనున్న బడిబాట కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలన్నారు. పిల్లలను ప్రయివేటు పాఠశాల పంపకుండా, ప్రభుత్వ పాఠశాలలో చదివించేలా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల లో తమ పిల్లలను చదివించడం వల్ల ఆర్థిక భారం తప్పుతుందని సూచించారు. ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల వద్ద ఏ స్థాయిలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరా తీశారు. పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా చేపట్టిన మరమ్మతుల పనులు పాఠశాల ప్రారంభానికి పూర్తయ్యేలా చూడాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను, మౌలిక వస్తువులను ప్రభుత్వం కల్పించిందన్నారు. విద్యార్థులకు ఉచితంగా రెండు జతల స్కూల్ యూనిఫార్మ్, పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలను ప్రభుత్వం అందజేస్తున్నద న్నారు. పాఠశాలల ఆవరణలో పచ్చదనం, పరిశుభ్రత పాటించాలని సూచించారు. జహీరాబాద్, ఝరాసంఘంలో మెప్మా ఆధ్వర్యంలో, డీఆర్డీఏ ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా శక్తి కుట్టు కేంద్రం, స్ఫూర్తి మండల మహిళా సమాఖ్యలను కలెక్టర్ పరిశీ లించారు. విద్యార్థులు దుస్తులు మంచి నాణ్యతతో ఉండాలని సూచించారు.కార్యక్రమంలో ఆర్‌డిఓ రాజు, తహసీల్దార్ రవీందర్, ఎఈపీఆర్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయు లు, విద్యాశాఖాధికారులు, మహిళా సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

నిమ్జ్ పై సమీక్షించిన కలెక్టర్..

జాతీయ పెట్టుబడిదారుల సంస్థ నిమ్జ్ భూసేకరణ ఏ స్థాయి వరకు జరిగింది.. ఎక్కడ ఆగింది ఎందుకు ఆగింది.. సరిహద్దుల వివరాలు ఏంటి? ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న భూమి వివరాలు ఎంత ఆ భూమిలో ఎన్ని పరిశ్రమలకు కేటాయించారన్న అంశాలపై ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.



జంగంపేటలో మంచినీటి కష్టాలు

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని జంగంపేట గ్రామంలో కొన్ని నెలలుగా ప్రజలు మంచినీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హెటిరో పరిశ్రమ సౌజన్యంతో గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ మరమ్మత్తుల కారణంగా నెలల తరబడి తాగునీటికి నానా అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ప్రయివేటు వాటర్ ఫిల్టర్ వద్ద ఎక్కువ ధరకు తీసురావడం ఆర్థికంగా ఇబ్బందిగా మారుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ఫిల్టర్ మరమ్మతుల గురించి హెటిరో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కాగా ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ధరణి పంచాయతీ కార్యదర్శి రత్నమని దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు.

అభివృద్ధి పనులపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- మీడియాకు కూడా సమచారం లేకుండా పలు కార్యాలయాల పరిశీలన
- హడలిపోయిన అధికారులు



నవతెలంగాణ-జహీరాబాద్

జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో అవినీతి నిర్మూలనలో తనకంటూ ముద్ర వేసుకునేందుకు జిల్లా కలెక్టర్ పల్లూరు క్రాంతి చేస్తున్న కృషి అధికారుల్లో హడలెత్తిస్తుంది. బుధవారం జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేయడంతో సంబంధిత శాఖల అధికారులు అడలిపోయారు. చివరికి మీడియాకు సైతం సమాచారం ఇవ్వకుండా మండలంలోని హుగ్గెల్లి, పస్తాపూర్ గ్రామాల్లో ప్రాథమిక ఉన్నత ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అందులో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని.. అధికారులందరూ కూడా ప్రభుత్వ రంగాలను బలపరిచేందుకు కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మనఊరు-మనబడి పథకం కింద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆకస్మికంగా పరిశీలిస్తున్న విషయం తెలిసిందే. మన ఊరు-మనబడి పాఠశాలలే కాకుండా మిగతా పాఠశాలల్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంతో.. ఆయా పాఠశాలల్లో మరుగుదొడ్లు తాగునీటి సౌకర్యం, విద్యుద్దీకరణ, కిటికీల మరమ్మత్తులు లాంటి కార్యక్రమాలను కూడా ఎక్కడికక్కడ మంజూరు చేసి చేపడుతున్నారు. ఆయా పాఠశాలల్లో చేపట్టిన కార్యక్రమాలతో పాటు గతంలో జరిగిన కార్యక్రమాలు విద్యార్థులు రిజల్ట్ శాతం పరిశీలించి మెరుగుపరచాలని ఎంఈఓ బస్వరాజ్‌కు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యలు అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వపరంగా అందజేస్తున్న యూనిఫాంలను కుడుతున్న రామ్‌నగర్‌లోని స్వయం స్వయం సహాయక సంఘాల స్థలాలను కూడా పరిశీలించారు. అలాగే యూనిఫామ్‌లను ఏ విధంగా కుడుతున్నారు.. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అడిగి తెల్సుకున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బట్ట కొనుగోలు నుంచి కుట్టు వేసే వరకు యూనిఫాంలో అన్నింటిని పరిశీలించి పలు సూచనలను చేశారు. మరోపక్క.. పట్టణంలోని పలు కార్యాలయాల్లోని అధికారులు తమ కార్యాలయాలకు కలెక్టర్ ఆకస్మాత్తుగా వస్తుందేమో అన్న భయంతో ఎక్కడికక్కడ అలర్ట్ అయి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్డిఓ రాజు, పంచా యతీరాజ్ డిప్యూటీ ఏఈ కోటేశ్వరరావు, ఎంఎడీవో మహే ందర్ రెడ్డి, ఎంపీవో మహేష్ కుమార్, తహసీల్దార్ రవీందర్ ఆయా పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు సుగుణమ్మ, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.





జోరుగా ఉపాధి హామీ పనులు

నవతెలంగాణ-మనూర్

మండలంలోని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జోరుగా జరుగుతున్నాయి. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో తెల్లవారుజామునే పనిబాట పడుతున్నారు. కాలువలు తీయడం, చెట్ల చుట్టూ ఉన్నా గడ్డిని తీసివేయడం వంటి పనులు చేస్తున్నారు. అయితే గతంలో ఉపాధి కూలీలకు పనిప్రదేశంలో తాగడానికి నీటి సదుపాయం, నీడ, ప్రాథమిక చికిత్స కిట్టు ఉండేవని.. కానీ ప్రస్తుతం ఆ సౌకర్యాలు కల్పించడం లేదని పలవురు మండిపడుతున్నారు. వెంటనే ఆ సౌకర్యాలను కల్పించాలని కోరుతన్నారు.

బోర్లకు మరమ్మతులు చేపడుతాం



నవతెలంగాణ-న్యాల్‌కల్

నవతెలంగాణ స్పందన

రేజింతల్‌లో గత కొన్ని రోజులుగా తీవ్ర తాగునీటి ఎద్దడి ఉన్నదని నవతెలంగాణ దినపత్రికలో బుధవారం ప్రచురితమైన వార్తకు మిషన్ భగీరథ డిఈ సాబేర్ హుస్సేన్ స్పందించారు. నీటి ఎద్దడి సమస్యను పరిష్కరిస్తామని నవతెలంగాణ విలేకరికి ఫోన్‌ద్వారా సమాచారం అందిచారు. వెంటనే మరమ్మతులు కూడా చేయడంతో.. స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



౦౦౦౦బస్సు, బైక్ ఢీ.. ఒకరికి గాయాలు

నవతెలంగాణ-జిన్నారం

బస్సు, బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. ఈఘటన జిన్నారం మండలం గడ్డపోతారం శివారులో ఎల్లమ్మ గుడి సమీపంలో బుధ వారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకార.. మండలంలోని పెద్దమ్మ గూడానికి చెందిన తాళ్లపల్లి బిక్షపతి హైదరాబాద్‌లోని బాలనగర ప్రాంతం నుంచి పెద్దమ్మ గూడెం వస్తుండగా.. గడ్డపోతారం శివారులోని ఎల్లమ్మ గుడి సమీపంలో అటువైపుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సు బిక్షపతి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బిక్షపతికి గాయాలు కాగా.. నగరంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దు

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- జొన్నల కొనుగోలు కేంద్రం, విద్యార్థుల యూనిఫామ్ సెంటర్ల పరిశీలన



నవతెలంగాణ-ఝరాసంగం

కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంగం(కె) గ్రామానికి చెందిన రైతు రవీందర్‌రెడ్డి, ఝరాసంగం మండల కేంద్రానికి చెందిన మహిళా రైతు మాట్లాడుతూ.. తమ స్వంత పొలంలో జొన్న పంట వేశామని వాటిని విక్రయించడానికి కొనుగోలు కేంద్రానికి వస్తే పంట ఆన్‌లైన్ కాలేదని.. ఆ పంటను విక్రయించడానికి టోకన్ ఇవ్వడం లేదని వాపోయారు. వ్యవసాయ అధికారులు పంటలు నమోదు చేయడానికి ఫీల్డ్‌కు రావడం లేదని.. దాంతో గత్యంతరం లేక పంట వేసిన తర్వాత సంబంధిత ఏఈఓకు వాట్సప్ ద్వారా వివారాలు పంపి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరినా చేయలేదని ఆ రైతులు తెలిపారు. వెంటనే ఏఓను పిలిచి ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎంత ప్రోక్యూర్‌మెంట్ చేశారు.. వారిలో ఎంత మంది రైతులకు పేమెంట్ అయ్యింది ఇంకా ఎంత పంట కొనుగోలు కేంద్రానికి రావాల్సి ఉందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ రెండు రోజుల్లో ఎంత కొనుగోలు చేసే అవకాశం ఉందని అడిగారు. అక్కడి నుంచి మహిళా సంఘాల సభ్యులు పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫాం కుడుతున్న సెంటర్‌ను సందర్శించారు. క్లాత్ క్వాలిటీ, స్టిచ్చింగ్ విధానం పరిశీలించారు. జహీరాబాద్ ఆర్‌డీఓ ఎస్.రాజు, తహసీల్దార్ సంజీవ్‌రావు, ఎంపీడీఓ సుధాకర్, మార్క్‌ఫెడ్ డీఎం శ్రీదేవి, ఏఓ వెంకటేశం ఆమె వెంట ఉన్నారు.

నర్సింలు హత్యకు కారకులను వెంటనే అరెస్ట్ చేయాలి



నవతెలంగాణ-జోగిపేట

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం బడంపేట గ్రామానికి చెందిన దళితుడు బేగరి నర్సింలు కుమారుడు రాజేష్ అగ్ర కులానికి చెందిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడనే అక్కసుతో.. రాజేష్ తండ్రి నర్సింలు పై దాడి చేసి అతని చావుకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలని అందోల్ మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు పి. మొగులయ్య డిమాండ్ చేశారు. బుధవారం జోగిపేటలో దళిత సంఘాల నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. దాడులు జరుగుతున్నా ప్రభుత్వం కానీ, పోలీసులు కానీ పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంలో దళిత వర్గానికి చెందిన రాష్ట్ర మంత్రి స్పందించకపోవడం దారుణమన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం నుండి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని, 3ఎకరాల భూమి ఇవ్వాలని, కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా దళితులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు రాజు, గోపాల్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
గురువారం | 30 మే 2024 | www.navatelangana.com

ప్రభుత్వ పాఠశాల తెరిసేలోపు దుస్తులు అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండలంలోని పొడ్చాన్ పల్లిలో మహిళ స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని బుధవారం కలెక్టరు సందర్శించారు. మిన్పూర్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి అందించాలన్నారు. పాఠశాల పున ప్రారంభం అయ్యే లోపు ఏకరూప దుస్తులు తయారు చేసి పాఠశాల ప్రారంభమైన తర్వాత విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మణ్ బాబు ఆర్ ఐ నాగరాజు సంబంధిత స్వశక్తి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పక్షవాతంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం పెద్ద శివునూర్ గ్రామానికి చెందిన తలారి వెంకటేష్ ఇటీవల పక్షపాతంవచ్చి మంచాన పడి లేవలేకుండా ఉన్నాడు. విషయం తెలుసుకున్న చందాయిపేట్ మాజీ సర్పంచ్ బుద్ద స్వర్ణలత, మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుద్ద భాగ్యరాజ్ బుధవారం పరామర్శించారు. తలారి వెంకటేష్ కుటుంబానికి అండగా నిలిచారు. బియ్యం, కిరాణా సామాను, ఆర్థిక సహాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నం ఆంజనేయులు, ఆకుల కుమార్, తలారి అశోక్, బోల్లేబోయిన మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

20 వేల మెజార్టీతో నీలం మధు విజయం ఖాయం



నవతెలంగాణ- కౌడిపల్లి

20 వేల మెజార్టీతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కృష్ణ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎంపీలు గత పది సంవత్సరాలలో రాష్ట్రానికి ప్రత్యేక నిధులు తేవడంలో విఫలమయ్యారని ఆయన తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి ఢిల్లీలో దోస్తులని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రజాపాలనలతో దరఖాస్తు స్వీకరించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారంటీలు అమలు చేశామన్నారు. బిజెపి దేశంలో అధికారంలో ఉన్న సామాన్య ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన అన్నారు. గతంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చట్టబద్ధతతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని తీసుకొచ్చి నిరుపేదలకు ఉపాధి కల్పించిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలకు 400 రూపాయల కూలి ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకులు ఆగ్రోస్, ఫర్టిలైజర్ల షాపుల దగ్గర బి ఆర్ఎస్ కార్యకర్తలతో విత్తనాల కొరత ఉన్నట్లు సృష్టించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చెందారు. త్వరలో బిఆర్ఎస్ నాయకులకు ప్రజల బుద్ధి చెప్తారని ఆయన అన్నారు

కంకర వేశారు.. బీటీ మరిచారు

- బీటీ రోడ్డుకు నిధులు లేక పనులు నిలిపివేత
- పిఆర్ అధికారుల లోపమా కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా
- అసంపూర్తిగా జక్కన్నపేట్-పోచమ్మ రాల్‌రోడ్డు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు ప్రమాదాల గురవుతున్న పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

అసెంబ్లీ ఎన్నికల ముందు హడావుడిగా నిధులు మంజూరు చేశామని పనులు ప్రారంభించారు. గత ఆరు నెలల క్రితం బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పిఆర్ అధికారుల లోపల సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం ఆయా గ్రామాల ప్రజలు కామారెడ్డి జిల్లా సరిహద్దు గ్రామాలకు త్వరగా వెళ్లే మెదక్ బోధన్ ప్రధాన రహదారికి రెండు కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఆరు నెలల క్రితం పనులు మొదలు పెట్టారు. ఎన్నికల ముందు మరింత హడావుడి చేసి 4.2 కిలోమీటర్ల దూరం కంకర వేశారు. ఆ తరువాత పూర్తిగా వది లేశారు. ఇదీ జక్కన్నపేట్-పోచమ్మ రాల్ బీటీ రోడ్డు పనుల దుస్థితి బీటీ రోడ్డు నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ఎం ఎం ఆర్ నిధుల ద్వారా ద్వారా రూ.1.99 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఆ తరువాత కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులను మొదలు పెట్టారు. జక్కన్నపేట్ నుంచి పోచమ్మ రాల్ వరకు కంకర పోసి బీటీరోడ్డు వేయడానికి ఆరు నెలల క్రితం కంకర పోసి వదిలేశారు. ఇంతలోనే లోకసభ ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. ఎన్నికల ముందు హడావుడి కంకర వేసి వదిలేశారు. ఎన్నికలకు ముందు నాలుగు కిలోమీటర్ల దూరం పనులు చేసినట్టుగా అధికారులు హడావుడి చేశారు. ఆ తరువాత రోడ్డు పనులను పూర్తిగా నిలిపేశారు. కంకర రోడ్డు మీద వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడి పలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎన్నికలు పూర్తయి ఐదు నెలల కావొస్తోంది. కాంట్రాక్టర్ మాత్రం పనులు చేపట్టడం లేదు. ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే నేతలు కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి ఎన్నికల ముందు పనులు చేయించారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు పిఆర్ఏఈ సల్మాన్‌కు పలుసార్లు విన్నవించిన ప్రజలకు సమాధానం చెప్పకుండానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పూర్తిగా నిర్లక్ష్యం చేశాడని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పందించి రెండు గ్రామాల బీటీ రోడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

సిద్ధా గౌడ్, జక్కన్నపేట్



గత ఎన్నికల ముందు హడావుడిగా కంకర వేసి ఎన్నికల తర్వాత రోడ్డును పూర్తిగా విస్మరించారు. ఎన్నికల తరువాత పనులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో స్థానిక ప్రజా ప్రతినిధులకు అధికారులకు చిత్తశుద్ధిలేదని ఆరోపిస్తున్నారు.



అధికారుల కాంట్రాక్టు నిర్లక్ష్యంతో పనులు ఆలస్యం

ప్రశాంత్ జక్కన్నపేట్



జక్కన్నపేట్ పోచమ్మ రాల్ రోడ్డు పనులు చేయడంలో కాంట్రాక్టర్ కొంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని పలుసార్లు అధికారులకు చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అందుకే పనులు ఆలస్యం అవుతున్నాయని మండిపడ్డారు.

నిధులు లేక ఆలస్యంగా పనులు, త్వరలో పనులు ప్రారంభిస్తాం

పాండురంగ రెడ్డి పిఆర్‌డిప్యూటీ ఈఈ

ఎంఎంఆర్ నిధుల ద్వారా జక్కన్నపేట్ పోచమ్మ రాల్ అసంపూర్తి రోడ్డు నిర్మాణ పనులపై పిఆర్‌డిప్యూటీ ఈఈ పాండురంగారెడ్డిని వివరణ కోరగా సుమారు నాలుగు కిలోమీటర్ల మేర పనులకు సుమారు రెండు కోట్ల నిధులు మంజూరయ్యాయని, గత అసెంబ్లీ ఎన్నికల ముందు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించామని పిఆర్ డిప్యూటీ పాండురంగ రెడ్డి అన్నారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేకనే పనులు ఆలస్యమైన మాట వాస్తవమేనన్నారు. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో కాశింపూర్ తాండ అభివృద్ధి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కాశీంపూర్ తండాను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో అభివృద్ధి చేసుకుంటున్నామని కాంగ్రెస్ యువ నాయకులు లౌడియ రాంచందర్ అన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు కాశింపూర్ తండాకు సీసీ రోడ్ల గురించి రూ.20 లక్షలను మంజూరు చేయడంతో సీసీ రోడ్లు వేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాలకు రూ.3.89 లక్షలు మంజూరు చేయడంతో పనులు పూర్తి అవుతున్నాయన్నారు. కాసింపూర్ తండాను ఎమ్మెల్యే సహకారంతో ఇంకా అభివృద్ధి చేసుకుంటామన్నారు.

సాగుకు పక్కా ప్రణాళిక

- అందుబాటులో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

ఖరీఫ్ సాగుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవడం జరిగిందని, జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పిఎసిఎస్ కేంద్రంలో పంపిణీ చేస్తున్న జీలుగు విత్తనాల వివరాలు, సీడ్ అండ్ ఫెర్టిలైజర్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 3,73, 509 ఎకరాల్లో పంటలు సాగు అవుతాయిని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. దీనిలో ముఖ్యంగా వరిపంట 3,27,113, ప్రత్తి 40,619 ఎకరాలు, మొక్కజొన్న 2,820 ఎకరాలు, కంది 1,125 ఎకరాలు, ఇతర పంటలు 1,832 ఎకరాలు సాగుకు ప్రణాళికలు వేయడం జరిగిందన్నారు. ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రైతులకు ఎరువులు దుకాణాల డీలర్లు ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం 32088 ప్యాకెట్ల పత్తి విత్తనాలు డీలర్ల దుకాణాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డుపై ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్లైన్‌లో ఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు. ప్రతి అమ్మకానికి సంబంధించి రశీదు రైతులకు అందజేయాలని తెలిపారు. రైతులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. రైతులు డీఏపీ వాడాలని పిలుపునిచ్చారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తునట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు, దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు బాగుంటేనే అందరం బాగుంటామని వివరించారు.



అనంతరం డీలర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పచ్చిరొట్ట విత్తనాలు నాటుటకు జూన్ రెండవ వారం వరకు సమయం ఉన్నదని రైతులు గుర్తించాలన్నారు. పచ్చిరొట్ట పంటలు మెదక్ జిల్లాలో 6400 క్వింటాల్ అవసరం అవుతాయని ప్రణాళిక వేసుకోవడం జరిగిందని తెలిపారు. దీనికి గాను ఇప్పటి వరకు 4462 క్వింటాళ్ళు పచ్చి రొట్ట విత్తనాలు రైతులకు అందించడం జరిగిందన్నారు. మిగిలిన 1938 క్వింటాళ్ల విత్తనం వారం రోజులలో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ సరిపడా విత్తనాలను అందజేయుటకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ నర్సరీలను పరిశీలించిన డీపీఓ



నవతెలంగాణ -వెల్దుర్తి

మండలంలోని డంపింగ్ యార్డ్ నర్సరీలను జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. మండల పరిధి ఉప్పులింగాపూర్ గ్రామంలోని డంపింగ్ యార్డ్ వైకుంఠధామాలు క్రీడ మైదానాలు పల్లె ప్రకృతి వనాలని నర్సరీలను ఆయనకస్మికంగా సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా పల్లె ప్రకృతి వనం వైకుంఠధామాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు. మండలంలో పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీలో జరుగుతున్న పనులను అధికారులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని డిఎల్పిఓలు ఎంపీడీవోలు ఎంపిఓలు ప్రతి మండలంలోని గ్రామపంచాయతీలను సందర్శించి వైకుంఠధామం పల్లె ప్రకృతి వనం నర్సరీల పనులను పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ ఆస్తులను పరిశీలించడం కోసం వెల్దుర్తి ఉప్పు లింగాపూర్ గ్రామపంచాయతీలను తనిఖీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈయన వెంట ఇంచార్జి ఎంపీడీవో విగ్నేశ్వర్ సెక్రెటరీ బలరాం రెడ్డి ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

ఎరువుల దుకాణాలలో అధికారుల తనిఖీలు

- ఎరువులు, విత్తనాల సూచిక బోర్డును ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో బుధవారం ఏ డీ ఏ వసంత సుగుణ, నార్సింగి పోలీస్ ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దిన్, నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారిని విజృంభణ ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణదారులకు పలు సూచనలు, హెచ్చరికలు చేశారు. దుకాణం బయట తప్పనిసరిగా ఎరువులు, విత్తనాల నిలువ వివరాలు సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని, బోర్డుపై ఎరువులు విత్తనాలు ఎన్ని బస్తాలు వచ్చాయి, ఎన్ని అమ్ముడుపోయాయి, ఎన్ని మిగిలాయి అనే వివరాలు వ్రాసి పెట్టాలని సూచించారు. ఎరువులు, విత్తనాల ధర పట్టిక సూచిక బోర్డులో రాయాలని



తెలియ జేశారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్‌లో నకిలీ విత్తనాలు బెడద ఎక్కువగా ఉందని, రైతులు అప్రత్తంగా ఉండాలని, విత్తనాలు కొన్నప్పుడు విధిగా రసీదు తీసుకోవాలని, పంట చేతికి అందేవరకు భద్ర పరుచుకోవాలి, ఒకవేళ నకిలీ విత్తనాలు ఉన్నట్లయితే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

బాధితులకు సెల్ ఫోన్లను అప్పగించిన ఎస్ఐ

నవతెలంగాణ-నార్సింగి

నేటి జీవనంలో సెల్ ఫోన్ తప్పనిసరి వస్తువు అయిపోయింది. చిన్నా పెద్దా, ధనిక పేద అనే తారతమ్యం లేకుండా అందరికీ సెల్ ఫోన్ వాడకం నిత్య అవసరం అయ్యింది. అందులోనూ స్మార్ట్ ఫోన్లు వచ్చాక వీటి వాడకం విచ్చల విడిగా పెరిగింది. ఖరీదైన ఫోన్లు వాడకం వల్ల వాటిని దొంగతనం చేసేవారు, పోగొట్టుకుని బాధపడేవారు రోజూ రోజుకు పెరిగిపోతున్నారు. అలా దొంగలించబడ్డ, పోగొట్టుకున్న సెల్ ఫోన్లపై రోజు రోజుకు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు పెరిగిపోతున్నాయి. పోలీసు విభాగం వారు అలా పోయిన ఫోన్లను ఆధునిక సాంకేతికతో కనుక్కుని వారికి తిరిగి అప్పగిస్తున్నారు. అలా తమ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు మండల పరిధిలోని జప్తి శివనూర్ పరిధి కాశ్య తాండాకు చెందిన శర్ఫుద్దిన్ కుమారుడు ముహమ్మద్ జహీర్, నార్సింగి పట్టణ కేంద్రానికి చెందిన వట్టపు నర్సింహులు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దిన్ సీ.ఈ.ఐ.ఆర్



అప్లికేషన్‌లో వారి సెల్ ఫోన్ల వివరాలు నమోదు చేశారు. ఆ అప్లికేషన్ ద్వారా పోయిన వారి ఫోన్లను గుర్తించి బాధితులకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. పోయిన తమ ఫోన్లు తిరిగి దొరికినందుకు సంతోషించిన బాధితులు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దిన్, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేదిలేదు

- వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ -పాపన్నపేట

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేది లేదని జిల్లా కలెక్టర్ రాముల్ రాజ్ హెచ్చరించారు. బుధవారం పాపన్నపేట మండలంలోని కొత్తపల్లి పరిధిలోని మిన్పూర్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల వారం రోజుల్లో జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించటం జరుగుతుందన్నారు. ఈ సీజన్లో మిన్పూర్ కొనుగోలు కేంద్రంలో 125 రైతుల నుంచి 4848.00 క్వింటళ్ళ ధాన్యం కొనుగోలు చేయటం జరిగిందని, ఈ కొనుగోలు కేంద్రం నందు మిగిలి ఉన్న ధాన్యాన్ని మూడు రోజుల్లో కొనుగోలు పూర్తి చేసి, మిల్లులకు తరలింపు పూర్తి చేయాలని నిర్వహకులను ఆదేశించారు. గత యాసంగి సీజన్లో జిల్లాలో ఈరోజు నాటికి 1,96,943.480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయటం జరిగిందన్నారు. 410 కొనుగోలు కేంద్రాలలో పదమూడు (31) కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం కొనుగోలు పూర్తి చేశారన్నారు. కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,60,381.440 మెట్రిక్ టన్నుల వరిధాన్యం 61108 రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసి రూ.448.18 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. 274 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట పాపన్నపెట్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, నాగరాజు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కార్యక్రమం

నవ తెలంగాణ-నిజాంపేట

ఈ వాన కాలంలో రైతులు వివిధ పంటల్లో అధిక దిగుబడులు సాధిస్తూ అధిక ఆదాయం పొందే విధంగా వ్యవసాయ శాఖ ద్వారా గ్రామ గ్రామాన రైతులకు వ్యవసాయ సాగు సంబంధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా ఈ సమయంలో చేపట్టవలసిన వ్యవసాయ పద్ధతుల గూర్చి నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంనందు మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ సమయంలో రైతులు వేసవి దుక్కులు లేదా లోతు దుక్కులు చేసుకున్నట్లయితే పంట కాలంలో వచ్చేటువంటి కలుపు, చీడపీడలను కొంతవరకు తగ్గించుకోవచ్చన్నారు. భూసార పరీక్ష ఆవశ్యకత మట్టి నమూనా సేకరణ విధానం వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం, పచ్చిరొట్ట పంటల పెంపకం వాటినీ



కలియ దున్నడం వలన కలుగు లాభాల గూర్చి, నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి, మార్కెట్లో డిమాండ్‌లో ఉన్న పంటల పెంపకం ద్వారా అధికంగా ఆదాయాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారినీ శ్రీలత, ప్రాథమిక సహకార సంఘం సీఈవో గోపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

విత్తనాలు కొనుగోలుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండలంలోని టెంకటి, బుర్గుపల్లి, ఉత్తూలూర్, నారాయణ పల్లి, కొత్తపేట్‌లో విత్తన కొనుగోలులో రైతు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు మండల వ్యవసాయాధికారి సమక్షంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విడిగా ఉన్న విత్తనాలు కొనకూడదని యం.ఆర్.పి ధరకే కొనాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు డీలర్ నుంచి రశీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వాటిని పంట కాలం ముగిసే వరకు భద్రంగా ఉంచుకోవాలి, వ్యవసాయ శాఖ ఆధీకృత దుకాణంలోనే కొనుగోలు చేయాలన్నారు. పలు అంశాలపై రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజేశ్ కుమార్ గారు వ్యవసాయ విస్తరణ అధికారులు స్వాతి, సుభాష్, మమత, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఆన్లైన్ గేమ్‌లతో, పేకాట జూదంతో ఆత్మహత్యలు చేసుకుంటున్న యువత

- అప్పుల పాలవుతూ భూములను అమ్ముకుంటున్న యువత
- ఆన్లైన్ గేమ్లను ఆన్లైన్ బెట్టింగులను ఆపేదెట్లా?

నవతెలంగాణ-నిజాంపేట

దాదాపు 80 సంవత్సరాల క్రితం మన తాతలు నాన్నలు కడుపు కట్టుకొని పైసా పైసా కూడా పెట్టి భూములు కొనుక్కొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు. నేడు యువత విలాసాలకు అలవాటు పడి తమ విలువైన భూములను అమ్ముకొని జల్సాలు చేస్తున్నారు. టెక్నాలజీతో పిల్లల జీవితాలు బాగుపడతాయని తల్లిదండ్రులు లక్షలు లక్షలు ఖర్చుచేసి చదివిస్తున్నారు. అదే టెక్నాలజీ పిల్లల జీవితాలను నాశనం చేస్తుందని తల్లిదండ్రులు గమనించలేకపోతున్నారు. వెనుకటి రోజులు బాగుండేటివని ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలంలో ఎక్కడ చూసినా యువత ఆన్లైన్ గేమింగ్‌లు, ఆన్లైన్ బెట్టింగులు, పేకాట ఆడుతూ లక్షల్లో అప్పులు చేస్తూ తమ విలువైన ఆస్తులను పోగొట్టుకుంటున్నారు. అప్పులు ఎక్కువ అయ్యేసరికి తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వకపోవడంతో యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మండలంలోని ఏ గ్రామంలోకి వెళ్లి చూసిన ఇదే పరిస్థితి. అప్పులు ఎక్కువ కావడంతో మద్యం అతిగా సేవించి నిషాలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తల్లిదండ్రులకు గర్భశోకమే మిగిలిస్తున్నారు. పేకాట మూడు ముక్కలాట, రేమ్మీ ఆన్లైన్ బెట్టింగులు ఆపేదెట్లా అంటూ తలలు పట్టుకుంటున్నారు. ఎలాగైనా సరే ప్రభుత్వాలు ఆన్లైన్ బెట్టింగుల ఆప్‌లను తొలగించినట్లయితే యువత బాగుపడుతుందని పలువురు వాపోతున్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని పిల్లలు చేసే దినచర్యలను గమనించి జాగ్రత్తగా చూసుకోవాలని పలువురు సూచిస్తున్నారు



నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసు

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మెదక్ జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి ఆదేశాల మేరకు పెద్దశంకరంపేటలోని ఫెర్టిలైజర్ షాపులలో బుధవారం పేట ఎస్ఐ శంకర్ తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్‌ల నుంచి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని, నకిలీ పురుగు మందులు ఉండకుండా చూసుకోవాలని, ఒకవేళ నకిలీ విత్తనాలు అమ్మినచో క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయన్నారు. అగ్రికల్చరల్ ఆఫీసర్ రాజేష్, రాములు పాల్గొన్నారు.



మేడబోయిన రాములు మృతి సీపీఐకి తీరని లోటు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ఆకునూరు గ్రామ శాఖ మాజీ కార్యదర్శి, సీనియర్ నాయకుడు మేడబోయిన రాములు అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు బుధవారం ఆయన మృత దేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ రాములు మృతి సీపీఐకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఈరి భూమయ్య, బోయిని రాజు, ఉడుత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
గురువారం | 30 మే 2024 | www.navatelangana.com

ప్రభుత్వ బడులకు మరమ్మతులు చేయించాలి

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తదూరి భరత్



నవతెలంగాణ-కొమురవెల్లి

బడులు ప్రారంభమయ్యే సమయం వచ్చిందని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టి విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ బడులను కాపాడాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తదూరి భరత్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్నా పాఠశాల్లాలో మౌలిక సదుపాయలు లేవని, మండలంలో ఇంచార్జ్ విద్యాశాఖ అధికారులతో కాలం వెళ్లదీస్తున్నారని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల పిల్లలను ప్రభుత్వ బడులల్లో చదివించాలనే నిబంధన తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి పాఠశాలకు అభివృద్ధి నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో తదూరి విక్రమ్, సన్నీ, జశ్వంత్, మహేష్, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

మండలంలోని మంతూర్ గ్రామానికి చెందిన విరబోయిన యాదగిరి కుమారుడి వివాహానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, రాయపోల్ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్, ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దయాకర్, పాల రామ గౌడ్, పాతూరి వెంకటస్వామి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కాసర్ల ప్రవీణ్ రెడ్డి, తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

నేడే హైదరాబాదులో భారత రాజ్యాంగ పరిరక్షణ సమ్మేళనం

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

హైదరాబాదులో ఈ నెల 30వ తేదిన డిబిఎఫ్ నాల్గవ మహసభల సందర్భంగా భారత రాజ్యాంగ పరిరక్షణ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. బుధవారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి డిబిఎఫ్ మహసభలు నిర్వహిస్తామని ప్రస్తుతం నాల్గవ మహసభ గురువారం హైదరాబాదు సుందరయ్య భవన్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. మహసభలో భారత రాజ్యాంగ పరిరక్షణ, భూమి, ఉపాధి విద్య, వైద్యం తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. ఈ సమ్మేళనం లో జస్టిస్ చంద్రకుమార్ మాజీ ఐఏఎస్ లు గోపాల్ రావు, ఆకునూరి మురళి తదితరులు హజరవుతారని తెలిపారు. ఈ సమ్మేళనంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా నాయకులు భీమ్ శేఖర్, పి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన కమిషన్ చైర్మన్ వెంకటయ్య

నవతెలంగాణ-మిరుదొడ్డి



అక్బురుపేట-భూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన చిర్రం ఎల్లవ్వ కుటుంబాన్ని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ బక్కి వెంకటయ్య పరామర్శించి రూ.5000ల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం బొంపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడిన బొల్లు దుర్గయ్య, బిమని యాదయ్యలని కూడా పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం తీసుకోవాలని ఏదైనా అవసరం ఉంటే అందుబాటులో ఉంటానని వారికి భరోసా కల్పించారు. వెంకటయ్య వెంట అయితం శ్రీనివాస్, బొల్లు స్వామి, కాశమైన కర్నాకర్ తో పాటు పలువురు ఉన్నారు.

పెద్దమ్మ ఆలయములో చోరీ



నవతెలంగాణ-రాయపోల్

మండలంలోని రాంసాగర్ గ్రామం పెద్దమ్మ ఆలయంలో దొంగలు చోరీకి పాల్పడి నగలు, డబ్బులు ఎత్తుకెళ్లారు. బుధవారం రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాంసాగర్ గ్రామంలోని పెద్దమ్మ దేవాలయంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని అగంతకులు గేటు తాళాలు పగలగొట్టి ఆలయంలోని హుండీ పగలగొట్టినారు. వాటిలో నుంచి రూ.10 వేల నగదు, అమ్మవారి బంగారు ముక్కుపుడక, మైక్ సెట్‌ను దొంగలించారు. ఉదయం గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో పెద్దమ్మ దేవాలయం వద్దకు వెళ్లి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. క్లూస్ టీమ్‌ను పిలిపించి ఆలయంలో ఆధారాలను సేకరించడం జరిగిందన్నారు. పూర్తి విచారణ చేపట్టి దొంగలను పట్టుకుంటామని పేర్కొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- మండల వ్యవసాయ అధికారి నరేష్



నవతెలంగాణ- కొమురవెల్లి

ఫర్టిలైజర్ షాప్ యజమానులు నకిలీ విత్తనాలు విక్రయించిన, కృత్రిమ కొరత సృష్టించిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి నరేష్ స్పష్టం చేశారు. బుధవారం వ్యవసాయ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రైతు మిత్ర ఫెర్టిలైజర్, అగ్రిమార్ట్ షాపులలో పత్తి విత్తనాలను హెడ్ కానిస్టేబుల్ బాబుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన డీలర్లు రైతులకు నాసిరకం విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన, కృత్రిమ కొరత సృష్టించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపులలో కొనుగోలు చేసిన ప్రతిదానికి రైతులు బిల్లు తీసుకొని భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు.

కష్టసుఖాలలో అండగా ఉంటా

- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కష్టసుఖాలలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎవరు అధైర్యపడవద్దని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకునేంతవరకు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటూ జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం తిమ్మక్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరణంపల్లి సుధాకర్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మనోధైర్యం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను కాపాడుకొంటుందని కష్టసుఖాలలో అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం కోఆర్డినేటర్ విజయ్ రెడ్డి, మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, భూపతిరావు, రాజిరెడ్డి, జగపతి రెడ్డి, దేశమంత రెడ్డి, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌లో వ్యాపారుల విత్తనాల దందా

- బిటి త్రీ తీసుకొచ్చేందుకు వ్యాపారుల యత్నం
- ఆస్కారమే లేదంటున్న అధికారులు

నవతెలంగాణ-గజ్వేల్

వర్షాకాలంలో పంటల సాగుకు మరో పక్షం రోజులు ఉన్నందున రైతుల ఆర్థికపరమైన ఆశలను దృష్టిలో పెట్టుకొని వ్యాపారులు ఖరీఫ్‌కు బిటిత్రీని తీసుకురావడానికి ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తుంది. వ్యవసాయ అధికారులు దీనిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు కూడా ప్రచారం జరుగుతుంది. ఈ బిటి త్రీ పత్తి విత్తనాలు సిద్దిపేట జిల్లాలో రంగ ప్రవేశం చేస్తాయా అనేది చర్చ జరుగుతుంది. గత రెండు సంవత్సరాల నుంచి సిద్దిపేట జిల్లాలో బిటి త్రీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి చెక్‌పోస్టులు దాటి వస్తున్నాయంటే వాటికి ఎంత డిమాండ్ ఉందో వేరే చెప్పనక్కర్లేదు. తెలంగాణలో బీటీ త్రీ పత్తి విత్తనాలకు నిషేధం ఉంది అన్న విషయం అందరికీ తెలిసిందే. వ్యాపారాలు మాత్రం ఆర్థిక పరమైన విషయాలను దృష్టిలో పెట్టుకొని పత్తి విత్తనాలు వ్యాపారం రహస్యంగా నిర్వహించుకునేందుకు సిద్ధం చేసుకున్నారు. గతంలో సైతం బీటీ త్రీ విత్తనాలు ధరలు పలికాయి. పక్క రాష్ట్రాల నుంచి ఇక్కడికి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. పోలీస్ అధికారులు వ్యవసాయ అధికారులు తనిఖీలు చేసినా గుట్టు చప్పుడు కాకుండా విక్రయాలు జోరుగా జరిగే అవకాశం ఉంది. గత సంవత్సరం అనేక కేసులు నమోదు కావడంతో కొంత వరకు అరికట్టినా గుట్టు చప్పుడు కాకుండా క్షేత్రస్థాయిలో ఉన్న సంబంధాలు బీటీ త్రీ విత్తనాలు విక్రయించుకున్నారు. సిద్దిపేట ప్రాంతం బీటీ త్రీ పత్తి విత్తనాలకు రాజ్యం ఏలుతుందని చెప్పాలి. ప్రభుత్వ అనుమతి లేని బీటీ-3 పత్తి విత్తనం ముప్పు ఈసారి కూడా ఉందని గజ్వేల్ ప్రాంతంలో చర్చ జరుగుతుంది. విత్తనాల విక్రయ సీజన్‌కు కొద్ది రోజులే ఉండటంతో అక్రమార్కులు చెలరేగిపోయే అవకాశముంది. ఏటా కేసులు నమోదవుతున్నా తీరు మారటం లేదు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా దిగుమతి చేసుకొని అధిక ధరలకు రైతులకు అంటగడుతున్నారు. ఈ వ్యాపారుల నిర్వాకంతో ఆరేళ్ల క్రితం వరకు ప్రతి వానాకాలం సీజన్లో బీటీ పత్తి విత్తనాల బ్లాక్ మార్కెట్ రైతులకు తలనొప్పిగా ఉండేది. గతంలో రూ.930కి విక్రయించాల్సిన విత్తన ప్యాకెట్లను లక్షల వ్యాపారం జరిగే అవకాశం ఉంది. శాస్త్రీయంగా అన్నిరకాల విత్తనాలు ఒకే రకమైన ఫలితాలనిస్తుండగా వ్యాపారులు మాత్రం వ్యూహాత్మకంగా కొన్ని రకాలను ఎంపిక చేసి అధిక దిగుబడి వస్తుందని రైతులకు మాయమాటలు చెబుతున్నారు. బీటీ త్రీ పత్తి విత్తనాల్లో అక్రమార్కులకు పాల్పడి గతంలో లక్షలు గడించిన వ్యాపారులు, దళారులు రూటు మార్చి దందా చేస్తున్నారు అనుమతిలేని 'బీటీ-3' విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు.





ఈ విత్తనాలను వేస్తే 'బీటీ-2' కంటే తెగుళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడమే కాకుండా కలుపు ఉండదని నమ్మబలుకుతున్నారు. నిజానికి బీటీ-2 విత్తన ప్యాకెట్ కంటే అనుమతిలేని బీటీ-3 విత్తనాలను రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారు. గత సంవత్సరం జిల్లాలో 1.50 లక్షల పైచిలుకు ఎకరాల్లో పత్తి సాగులోకి వస్తే ఇందులో 20 శాతానికిపైగా 'బీటీ-3' వేసినట్లు అధికారులు అంచనా వేశారు. ఈ విత్తనం వేసిన రైతుల అంచనాలు తలకిందులయ్యాయి. ఎడతెరిపిలేని వర్షాలు, ముసురు పరిస్థితుల్లోనూ బీటీ-2' విత్తనం రైతులకు తీసుకువచ్చేవారు. మోస్తరు దిగుబడులను మాత్రం వచ్చిందని రైతులు పేర్కొంటున్నారు.

అందుకు భిన్నంగా 'బీటీ-3 విత్తనం మొక్కలు ఎదగకపోవడమే కాకుండా కాయలురాలేదు.. కలుపు పేరుకుపోయి ఎన్ని మందులు చల్లినా అదుపులోకి రాక రైతులు పంటలను వదిలేయాల్సిన పరిస్థితి నెలకొన్న ఘటనలు అనేకం ఉన్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి మార్కెట్లోకి ఈసారి కూడా బీటీ త్రీ తీసుకొచ్చే అవకాశం ఉంది.

గతంలో మహారాష్ట్రలోని ఔరంగాబాద్, జాల్నా ప్రాంతాలతో పాటు గుజరాత్లోని వివిధ పట్టణాల నుంచి ఈ విత్తనాలను సిద్దిపేట జిల్లాలో కాకుండా మెదక్, పాత వరంగల్ జిల్లా, జనగామ, మేడ్చల్ జిల్లాలో బీటీ త్రీ విక్రయాలు అమాయక రైతులకు అంటగట్టారు.

విత్తన క్రయవిక్రయాల్లో గజ్వేల్, సిద్దిపేట ప్రాంతంలో వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై వ్యవసాయ అధికారులు సైతం అప్రమత్తంగా ఉన్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా గజ్వేల్ ప్రాంతంలో బీటీ త్రీ విత్తనాలకు ఆస్కారం లేదని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

ఎస్సీ సెల్ చిన్నకోడూరు మండల కన్వీనర్‌గా కొమ్ము ప్రశాంత్

- నియామక పత్రం అందజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట

చిన్నకోడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్‌గా రామంచ గ్రామానికి చెందిన కొమ్ము ప్రశాంత్‌ను నియమించినట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ తెలిపారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ అదేశాల మేరకు నియామక పత్రాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. మండల స్థాయిలో పార్టీదని బలోపేతం చేయడానికి కృషి చేయాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని సూచించినట్లు తెలిపారు. పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఇంచార్జి పూజల హరి కృష్ణకి, తనపై నమ్మకంతో మండల కన్వీనర్‌గా నియమించిన ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు సంధబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, నాయకులు జక్కుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవం విజయవంతం చేయాలి

- ఎఫ్డీసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎఫ్డీసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ రెండున జాతీయ జెండాను ఎగరవేయాలని, సాయంత్రం గ్రామ గ్రామాన పార్టీ జెండాను ఎగిరేయాలని ఆయన సూచించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుల ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని కేసీఆర్ పాటించిన విధంగా పాటించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు కేసీఆర్ చేసిన కృషి ప్రజలకు మరోసారి వివరించాలన్నారు. అదేవిధంగా గన్‌పార్క్‌కి అమరవీరులకు నివాళులర్పించేందుకు ప్రతి నియోజకవర్గం నుంచి 500 మందిని తరలిస్తున్నట్లు కార్యకర్తలు కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, నాయకులు కృష్ణారెడ్డి, నూనె కుమార్ యాదవ్, జుబేర్, ఉపేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై నిర్లక్ష్యం చేయరాదు

- సిబ్బంది సమన్వయంతో పని చేయాలి
- రూ. 34,820ల జరిమానా, రికవరీ
- డీఆర్డీఓ జయదేవ్ ఆర్య



నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

ఉపాధి హామీ పనులను నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తగా చేయాలని డిఆర్డీఓ జయదేవ్ ఆర్య సిబ్బందికి సూచించారు. బుధవారం నారాయణరావుపేట మండల పరిధిలోని రెడ్డి సామూహిక భవనంలో ఉపాధి హామీ పథకం పనుల మూడో విడత సోషల్ ఆడిట్ ఓపెన్ ఫోరమ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నారాయణరావుపేట మండలంలో 2023-2024 సంవత్సరంలో జరిగిన రూ. 1.98 కోట్ల రూపాయల విలువ గల పనులపై మూడో విడత సామాజిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఓపెన్ ఫోరమ్‌లో రికార్డ్ నిర్వహణ లోపం, నిర్లక్ష్యం ఇతర కారణాలపై రూ. 34,820ల జరిమాన, రికవరీ వేయడం జరిగిందని పెర్కొన్నారు. కూలీల పని కల్పించడంలో నారాయణరావుపేట మండలం జిల్లాలోనే మొదటి ముడు స్థానాల్లో ఉండేదని గత మూడు వారాలుగా చాలా వెనుకబడి ఉందని, ప్రతి వారం కూలీల సంఖ్య పెరిగేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. హార్టీకల్చర్‌లో భాగంగా మల్బరి, మునగ వంటి లాభసాటి ఉండే తోటలపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. హరితహరం మొక్కల పెంపకం 31 వేల మొక్కలు అయినప్పటికీ నర్సరిల్లో వాటితో పాటు మునగ, కరివేపాకు, గులబర్గ వంటి మొక్కలను పెంచి వచ్చే హరితహారం కు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి శివాజీ, డివిఓ ప్రభాకర్, ఎంపిడిఓ శ్రీరాములు, క్వాలిటీ కంట్రోలర్ సంతోష్ రెడ్డి, ఎపిఓలు నూరోద్దిన్, శ్రావంతి తదితరులు పాల్గొన్నారు.

బియ్యం ఇవ్వడానికి సిద్ధం... అధికారులు సేకరించండి

- రైస్ మిల్లర్‌ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొమరవెల్లి చంద్రశేఖర్



నవతెలంగాణ-సిద్దిపేట

తమ వద్ద ఉన్న 4 లక్షల పైచిలుకు మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యంను వెంటనే అధికారులు తీసుకోవాలని రైస్ మిల్లర్‌ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొమరవెల్లి చంద్రశేఖర్ (చందు) కోరారు. బుధవారం రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి జిల్లా రైస్ మిల్లులకు రావాల్సిన రూ 100 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం వస్తున్న ధాన్యం నిల్వలు చేయడానికి స్టోరేజీలను అధికారులు చూపించాలని కోరారు. గతంలో ఉన్న సిఎంఆర్ బియ్యాన్ని సేకరించకుండానే ప్రస్తుతం ఎండాకాలం పంటకు సంబంధించిన బియ్యాన్ని మాత్రమే అధికారులు, ప్రభుత్వం తీసుకుంటున్నారని, తమ వద్ద నిలువగా ఉన్న బియ్యాన్ని కూడా వెంటనే సేకరించాలని డిమాండ్ చేశారు. 11 నెలలుగా నిలువ ఉన్న బియ్యం మూలంగా క్వింటాలకు 6 నుంచి 7 కిలోల బియ్యం తరుగు వస్తుందని, బియ్యాన్ని కాపాడటానికి పురుగుమందులు చల్లుతున్నామని, కూలీలను పెట్టవలసి వస్తుందని, క్వింటాలకు రూ 500 రూపాయలు ఇవ్వాలని కోరారు. కొన్ని వార్తాపత్రికల్లో వస్తున్న కథనాలు ఈ జిల్లాలో లేవని, ఇక్కడ బియ్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ అధికారులే తీసుకోవడం లేదని, టెండర్ ద్వారా కొనుగోలు చేసిన వారు సేకరించడం లేదని అన్నారు. కరోనా కంటే ముందు ఖరీఫ్, రబీల సిఎంఆర్ బియ్యము వెంట వెంటనే తీసుకునేవారని, కరోనా తరువాత బియ్యం తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపం మూలంగా మిల్లుల యజమానులు నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బుచ్చయ్య, ఉపాధ్యక్షులు బాలకిషన్, కోశాధికారి విష్ణుమూర్తి, సభ్యులు భూపతి, శంకర్, కాశీనాథ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాడిరైతులకు పెండింగ్ పాలబిల్లులు వెంటనే చెల్లించాలి

- పాడిరైతులకు లీటర్ కు 4 ఇన్సెంటివ్ బకాయిలు విడుదల చేయాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడా శోభన్ డిమాండ్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

పాడిరైతులకు పెండింగ్ పాలబిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడా శోభన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ రైతు సంఘం, పాడి రైతుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఉప సంచాలకులు(డిడి) ఎన్ గోపాల్ సింగ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ పాడిరైతులకు లీటర్‌కు 4 ఇన్సెంటివ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. పాడిరైతులకు లీటర్ కు 5 రూపాయలు ఇన్సెంటివ్ హామీ వెంటనే అమలు చేయాలని కోరారు. పాడిపరిశ్రమను నమ్ముకొని రాష్ట్రలో దాదాపు 7.5 లక్షల మంది పాడిరైతులు రోజుకు 4 లక్షల లీటర్లు పాలు పంపిస్తున్నారన్నారు. వారికి ప్రతి పదిహేను రోజులకోసారి పాల బిల్లులు చెల్లించాన్నారు. జిల్లాలో టీ.ఐ.పి కమీటిలు వేయాలని, సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. పాడిరైతులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పాడిపశువులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ పథకం ప్రవేశ పెట్టాలన్నారు. పాడిరైతులకు గడ్డి కటర్ మిషిన్, పాలు పిండే మిషిన్, దాణా 50% సబ్సిడీతో సరఫరా చేయాలని కోరరు. సమస్యలు పరిష్కారం చేయకపోతే పాడి రైతులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చల్లారపు తిరుపతి రెడ్డి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, పాడి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ బద్దిపడగ కృష్ణారెడ్డి, నాయకులు నక్కల యాదవ రెడ్డి, ఏ కృష్ణారెడ్డి, కనకాచారి, మల్లారెడ్డి, భూపతి రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

- గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్



నవతెలంగాణ-రాయపోల్

ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు, ఫర్టిలైజర్ దుకాణలలో యజమానులు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించి రైతులను మోసం చేసినట్లు తెలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ హెచ్చరించారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో శివశంకరి, యాదాద్రి ఫర్టిలైజర్ దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం విత్తనాలు వేసే సమయం ఆసన్నం కావడంతో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు, ఫర్టిలైజర్ యజమానులు రైతుల అవసరాలను గుర్తించి నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను విక్రయించినట్లు తెలిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విత్తనాల నిల్వలు, ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టరులు, బిల్ బుక్ తనిఖీ, స్టాక్ బోర్డు ఏర్పాటు వంటి అంశాలపై డీలర్‌కు అవగాహన కల్పించి వాటిని ఖచ్చితంగా నిర్వహించాలని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు సంబంధించి బిల్ రసీదులు తప్పనిసరిగా రైతులకు అందజేయాలని వారు సూచించారు. ఏలాంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రశాంత్, పోలీస్ సిబ్బంది, ఫెర్టిలైజర్ దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి బోనాలు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండల కేంద్రంలో బుధవారం ముదిరాజ్ కులస్తుల కులదైవం పెద్దమ్మ తల్లి కి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం కుల పెద్ద మొండయ్య మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ముదిరాజ్ కులస్థమంతా ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఎంపీటీసీ పేసరు సాంబరాజు, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, చింతల బాలరాజు కాశ బోయిన ఎల్లయ్య, వెంకటయ్య, యాదగిరి, మిట్టపల్లి మొండయ్య, మిట్టపల్లి కొమురయ్య, లింగాల బిక్షపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

5

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 30 మే 2024 | www.navatelangana.com

విత్తన కొనుగోలులో రసీదు తప్పనిసరి



నవ తెలంగాణ-దుబ్బాక

రైతులు విత్తన కొనుగోలుకు సంబంధించిన రశీదును తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం.ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం దుబ్బాక మండల పరిధిలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి విత్తన నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, ఇన్ వాయిస్‌లను పరిశీలించారు. ఫర్టిలైజర్ షాపుల డీలర్లు అన్ని రకాల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఎవరైనా అనధికారిక విత్తనాలు అమ్మితే లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఈఓ లు సంతోష్ కుమార్, హరీష్ కుమార్, మహేష్, అస్మా, చైతన్య పలువురున్నారు

నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్స్ సిద్దిపేట సంయుక్త ఆధ్వర్యంలో జోన్ చైర్మన్ చింత రాజేంద్రప్రసాద్ సరోజ వివాహ వార్షికోత్సవం, గంప ధనలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు చకిలం రవి తెలిపారు. మొదటగా గోశాలలో గో సేవ చేసినట్లు తెలిపారు. పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో నిరాశ్రయులకు అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు మరియాల వాణి, యూత్ క్లబ్ అధ్యక్షులు అరవపల్లి హరి కిరణ్, సెక్రెటరీ బుక్క శివ పాల్గొన్నారు.

స్మశాన వాటిక కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని మునిగడప గ్రామంలో స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ కబ్జా చేసిన గొల్లపల్లి గ్రామానికి చెందిన వంటేరు వెంకట్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి అన్నారు. దాదాపు పది సంవత్సరాల క్రితం స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ మునిగడప రెవిన్యూ పరిధిలో నిర్మించారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన వంటేరు వెంకట్ రెడ్డి స్మశాన వాటిక ప్రక్కన ల్యాండ్ కొనుగోలు చేసి దానితోపాటు స్మశాన వాటిక స్థలాన్ని డంపింగ్ యార్డ్ స్థలాన్ని కూడా కబ్జా చేసి మునిగడప రెవెన్యూ పరిధిలో ఉన్న భూమిని ఆక్రమించారు. వెంటనే ప్రభుత్వం తరపున అతనిపై చర్యలు తీసుకోవాలని జగదేవపూర్ మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తహసిల్దార్ మాట్లాడుతూ స్మశాన వాటిక కబ్జా చేసిన భూమిని ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కురాడపు దాసు, కురాడపు బాలింగం, క్షీల సాగర్ దశరథ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న విజయం ఖాయం



నవతెలంగాణ-మద్దూరు

వరంగల్, ఖమ్మం, నల్లగొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న విజయం ఖాయమని. కాంగ్రెస్ పార్టీ దూల్మిట్ట మండల అధ్యక్షుడు కోల సాయిలు గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న, పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెక్కల్ దేవస్థానం చైర్మన్ చొప్పరి మల్లేశం, డైరెక్టర్ చిన్నోడు బ్రహ్మాచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్యాల అనిల్ కుమార్ గౌడ్, నాయకులు రాజపేట మల్లేశం, తుషాలపురం రాజు, కొంక బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక చేనేత వస్త్రానికి అరుదైన గౌరవం

- బాలరామునికి అలంకరణగా ఇక్కత్ వస్త్రం



నవ తెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన చేనేత కార్మికులు చేతి మగ్గంపై నేసిన 'వెఫ్టికర్ డిజైన్ లెనిన్ ఫ్యాబ్రిక్' వస్త్రాన్ని ఆదివారం అయోధ్యలోని బాలరాముడికి అలంకరించడంతో ఈ వస్త్రానికి అరుదైన గౌరవం దక్కింది. దుబ్బాక హ్యాండ్లూమ్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు నేసిన 12 మీటర్లు కలిగిన గులాబీ రంగు వెఫ్టికర్ డిజైన్ లెనిన్ ఫ్యాబ్రిక్ వస్త్రాన్ని బాలరాముడికి అలంకరించారు. ఢిల్లీకి చెందిన మనీష్ త్రిపాటి బాలరాముని అలంకరణ కోసం లెనిన్ వస్త్రాలను సరికొత్త డిజైన్లలో నేసి ఇవ్వాలని తమకు ఆర్డర్ ఇచ్చారని దుబ్బాక హ్యాండ్లూమ్ ప్రొడ్యూసర్ కంపెనీ డైరెక్టర్ బోడ శ్రీనివాస్ తెలిపారు. రోజుకో డిజైన్ వస్త్రాన్ని వారం రోజులపాటు రామునికి అలంకరించేందుకు ఒప్పందం జరిగిందన్నారు. ఈ అవకాశం లభించడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు.

శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయం

- జిల్లా సాఫ్ట్ బాల్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి రేణుక
- క్రీడాకారులకు ఉచిత జెర్సీల అందజేత



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రభుత్వ పాఠశాల పీఈటీ వెగ్గళం సతీశ్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ వహించి సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని జిల్లా సాఫ్ట్ బాల్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి రేణుక అన్నారు. బుధవారం మండల పరిధిలోని బేగంపేట ప్రభుత్వోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని జిల్లా సాఫ్ట్ బాల్ అసోషియేషన్ సభ్యులు సందర్శించి క్రీడాకారులకు ఉచిత జెర్సీలు అందజేశారు. క్రీడాకారులకు ఉచితంగా టీ షర్ట్ అందించిన సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి కైలాసంకు పీఈటీ వెగ్గళం సతీష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ శర్మ, శిక్షకుడు సుమన్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రమ్య, భాస్కర్ నవీన్ పాల్గొన్నారు.

నకిలీ పురుగుల మందులు అమ్మితే చట్టపరమైన చర్యలు

- చేర్యాల సీఐ ఎల్. శ్రీను, ఏడిఏ టి. రాధిక



నవతెలంగాణ-చేర్యాల

నకిలీ పురుగుల మందులు, విత్తనాలు అమ్మే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని చేర్యాల సీఐ ఎల్. శ్రీను ఏడిఏ టి.రాధిక హెచ్చరించారు. చేర్యాల పట్టణ కేంద్రంలో బుధవారం సీడ్స్, ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించారు.స్టాక్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్‌లలో ఉన్న సీడ్స్ , ఫర్టిలైజర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగు మందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. ఏ షాపులో కొన్నా తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100కు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండీ.అఫ్రోజ్, ఎస్ఐ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శం గురుకులంపై నిర్లక్ష్యం

- అవస్థలు పడుతున్న విద్యార్థులు
- నూతన భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి





నవతెలంగాణ-గజ్వేల్

ఫలితాల్లో ఆదర్శంగా ఉన్న భవనం మాత్రం శిథిలాంలో ఉంది. ఆదర్శ గురుకుల పాఠశాలతో విద్యార్థులు అవస్థలు గురవుతున్నారు. గడిచిన ప్రభుత్వం పట్టించుకోలేదు. 1987, 88లో గత తెలుగుదేశం ప్రభుత్వం హయంలో అప్పటి ఎమ్మెల్యే బెజ్జం సంజీవరావు గజ్వేల్ నియోజకవర్గానికి పాలిటెక్నిక్ కళాశాల కావాలని అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వద్ద ప్రస్తావించగా వెంటనే మంజూరు చేశారు. దీంతోపాటు దౌల్తాబాద్ సైతం గురుకుల పాఠశాలను అప్పట్లోనే మంజూరు కావడం జరిగింది. ఇదే సమయంలో వర్గల్ మండల కేంద్ర సమీపంలో నవోదయ పాఠశాల కూడా మంజూరు చేసి నిర్మించి ప్రస్తుతం అనేక ఫలితాలను ఇస్తుంది. ప్రస్తుతం గజ్వేల్ పట్టణం సంగాపూర్ సమీపంలో 19 87, 88 మధ్య నిర్మాణం తలపెట్టిన పాలిటెక్నిక్ కళాశాల ప్రస్తుతం కూలిపోయే దశకు వస్తుంది. ఈ విషయంలో ఇటీవల అధికారం కోల్పోయిన భారత రాష్ట్ర సమితి ప్రభుత్వానికి స్థానికులు అనేకసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శిథిలావస్థకు చేరుకున్న గజ్వేల్లోని ప్రభుత్వ ఆదర్శ పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహాన్ని పునర్నిర్మించాలనే ప్రతిపా దనలు అనుమతికి నోచుకోలేదు. ఇందుకు రూ.6కోట్లు కేటాయించాలని సంబంధిత శాఖ అధికారులు గత ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపినా స్పందన రాలేదు. కొత్త భవనం ఎప్పుడు నిర్మిస్తా రోనని ఆశగా ఎదురుచూస్తూ పేద విద్యార్థులు శిథిల వసతి గృహంలోనే బిక్కుబిక్కుమంటూ ఆశ్రయం పొందుతున్నారు. గ్రామీణ పేద విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యను అందించేం దుకు 1988లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం, ఎమ్మెల్యే సంజీవరావు కృషితో ఆదర్శ పాలిటె క్నిక్(ఎస్సీ బాలుర) గురుకుల కళాశాలను ఏర్పాటు చేశారు. 1990లో కళాశాల ప్రాంగణం పక్కనే 72 గదులతో వసతి గృహాన్ని నిర్మించారు. రాష్ట్రంలో ఎస్సీ బాలుర పాలిటెక్నిక్ కళా శాల ఇదొక్కటే కావటంతో దీనికి డిమాండు అధికంగా ఉంటుంది. ప్రస్తుతం 300 మంది విద్యార్థులు ఆశ్రయం పొందుతున్నారు. వసతి గృహంలో చాలా గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి గోడలన్నీ పగుళ్లు వచ్చాయి. చాలా చోట్ల పైకప్పు అప్పటి సిమెంట్ మట్టి రాలుతుంది. కిటికీలు విరిగిపోయాయి. గదుల్లో నీరు కారుతుంది అని దీంతో తెల్లవారు మేల్కొని ఉండవలసిన పరిస్థితి ఉన్నది. వర్షం వస్తే నిద్రపోవటం లేదు. దీంతో 11 గదులు పూర్తిగా మూసివేశారు. ప్రహరీ గోడ లేకపోవడంతో చుట్టు పిచ్చి మొక్కలు పెరిగాయి పాములు పోతున్నాయి. వసతి గృహం శిథిలావస్థకు చేరుకున్న విషయాన్ని గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదన్న విమర్శలున్నాయి. పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోనే గత ప్రభుత్వం 2018లో సుమారు రూ.70 కోట్ల వ్యయంతో పాఠశాల నుంచి పీజీ కళాశాలల స్థాయి భవనాలు నిర్మించింది. బహుళ అంతస్తుల్లో వసతి గృహాలు ఏర్పాటు చేసింది. కానీ పక్కనే పాడు బడినట్లు మారిన పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహాన్ని మాత్రం పట్టించుకోలేదని స్థానికులు చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంలో ఇప్పుడైనా ఈ వసతి గృహాన్ని పునర్నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

వర్షాకాలం సీజన్‌కు సరిపడు విత్తనాలు

- గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్



నవతెలంగాణ-గజ్వేల్

వర్షాకాలం మరికొద్ది రోజుల్లోనే ప్రారంభమవుతుందని సీజన్‌కు సంబంధించిన ఎరువులు, ఫర్టిలైజర్, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏడిఏ బాబు నాయక్ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్‌కుగాను సరిపడ విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయన్నారు. గజ్వేల్ డివిజనల్ పరిధిలో, గజ్వేల్, కొండపాక, రాయిపోల్ మండలాలకు కలిపి, పత్తి విత్తనాల అవసరం-52952 ప్యాకెట్లు ఉండగా, ప్రస్తుతం-1,35,000 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వరి-అవసరం 12500 క్వింటాల్లు అవసరముండగా 13200క్వింటాల్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మొక్కజొన్న అవసరం 232 క్వింటాల్లు అవసరముండగా ఉన్నవి 332 క్వింటాల్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కందులు అవసరం 42 క్వింటాళ్లగాను 56 క్వింటాళ్లు ఉన్నాయన్నారు. రైతులు పత్తి విత్తనాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరము లేదు, అవసరానికి మించిన పత్తి విత్తనాలు సరిపడ అందుబాటులో ఉన్నాయన్నారు. బిటి-2 పార్ములు అనేది అన్ని కంపెనీల పత్తి విత్తనాలకు వర్తిస్తుందన్నారు. ఓకే రకంగా ఉంటుందన్నారు. రైతులు ఆపోహలకు పోకుండ లైసెన్స్ కల్గిన ఏ కంపెనీల పత్తి విత్తనాలైన, కొనుగోలు చేసుకోవచ్చన్నారు. రైతులకు ఎవరైన దళారులు కాని డీలర్లు కాని అధిక ధరలకు విక్రయించినచో ఎడిఎకుగాని, ఎఒకుగాని సమాచారం అందించాలన్నారు. వ్యవసాయ అధికారులకు (72888894470, 72888 94473) ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. పచ్చిరోట్ట విత్తనాల గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విత్తనాలు మండలంలోని అగ్రో రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణి చేయడం జరుగుతుందని, మరిన్ని విత్తనాలు తీసుకొస్తామన్నారు. అందరికి సరిపడ విత్తనాలు అందిస్తామన్నారు. అదేవిధంగా ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరియా 450 టన్నులు, కాంప్లెక్స్ 560 టన్నులు, డిఎపి 339 టన్నులు, ఫాటోస్ 150 టన్నులు ఉన్నాయన్నారు. గజ్వేల్ వ్యవసాయ డివిజన్లో రైతులకు సేవలందించేందుకు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. రైతులు ఏ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం



నవతెలంగాణ-గజ్వేల్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పోరాడుతామని టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం జోనల్ కన్వీనర్ సుంచు నరేందర్ అన్నారు. బుధవారం ఆయన టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ జోన్ కార్యాలయంలో టీపీటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన టీపీటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందన్నారు. 317 జీవో ద్వార స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయుల పక్షాన, వేరు వేరు జిల్లాలకు ఆలాట్ కాబడిన ఉపాధ్యాయ దంపతుల సమస్యల పై అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు షెడ్యూలు విడుదల చేసి ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వెంటనే నిర్వహించాలన్నారు. ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడం వలన, పెరిగిన ధరలకనుగుణంగా వేతన సవరణ చేయాలని, పాఠశాలలు తెరిచే , జూన్ 12వ తేది వరకు పాఠశాలల్లో స్కావెంజర్‌లను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంచంద్రం, రాజులు, ఎల్లయ్య, దూలం నర్సింలు గౌడ్, మల్లయ్య, నాగ భూషణం గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కనక రాజు, రవీందర్, కన్వీనర్ విద్యాసాగర్, వర్గల్, జగదేవపూర్, గజ్వేల్, మార్కుక్, ములుగు, రాయపోల్, దౌల్తాబాద్ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం నర్సయదదదయ్య, నేతి శంకర్, తాళ్ల నాగరాజు, సత్తయ్య, రాములు, ఓటరికారి శ్రీనివాస్, కటుకం రాజయ్య, జాలిగామ యాదయ్య, ఉపాధ్యాయులు పెంటయ్య, షరీఫ్, ఆంజనేయులు, సురేష్, మీనయ్య, కృష్ణ, లక్ష్మయ్య, సంతోష్, పోచం, తులసీదాస్, నర్సింలు, నాగ స్వామి, ఇబ్రహీం, తుమ్మ సత్యం, భాస్కర్, రాజానర్సింహా, మెట్టయ్య, హరిబాబు, సంతోష్, రాజకుమార్, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు, అవినీతికి వ్యతిరేకంగా టీపీటీఎఫ్ పోరాటం



నవ తెలంగాణ- దుబ్బాక

అసమానతలు, అవినీతికి వ్యతిరేకంగా, ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం టీపీటీఎఫ్ పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర మాజీ కౌన్సిలర్ వీ.రాజమౌళి అన్నారు. టీపీటీఎఫ్ 10 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మండల వనరుల కేంద్రం వద్ద టీపీటీఎఫ్ జెండాను జిల్లా ఉపాధ్యక్షులు అమ్మన నరసింహారెడ్డితో కలిసి ఆయన ఎగురవేసి మాట్లాడారు. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేసి సీనియర్ ప్రధానోపాధ్యాయులను మండల విద్యాధికారులుగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, ప్రదీప్, సిద్ధిరాములు, ఎల్లం, నూర్ బాబా,రాజు పాల్గొన్నారు.

నర్సింలును హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

- నర్సింలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- కుల దురంకార హత్యలను ఖండించిన కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు
- కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కేల్లి బాలకిషన్



నవతెలంగాణ జగదేవపూర్

సంగారెడ్డి జిల్లాలో కోహిర్ మండలం బండంపేట్ గ్రామంలో 26వ తేదిన కుల దురహంకారంతో నర్సింలు హత్యకు కారణమైన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కేల్లి బాలకిషన్ డిమాండ్ చేశారు. కులదురంకార హత్యలను తీవ్రంగా ఖండించారు. బేగరి నర్సింలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గత సంవత్సరం క్రితం గ్రామంలో అంబేద్కర్ జెండాను ఏర్పాటు చేసే క్రమంలో నరసింహులుపై గ్రామస్తులు దాడి చేసి పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగిందన్నారు. పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని అగ్రకులానికి చెందిన వారు నర్సింలును ఇష్టానుసారంగా కొట్టి ఊరు చివరి వరకు తీసుకెళ్లి హింసించి మెదడు చితికే వరకు కొట్టి నరసింహులును హత్య చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో పాల్గొన్న తొమ్మిది మందిని వెంటనే అరెస్టు చేయాలని, ఈ హత్యపై సమగ్ర విచారణ జరిపించి మృతుని కుటుంబానికి రూ.25 లక్షల సహాయం ప్రకటించాలని, ఇందిరమ్మ ఇల్లు మూడెకరాల భూమి, కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నర్సింలు కుటుంబానికి న్యాయం జరిగే వరకు కేవీపీఎస్ ముందుండి ఉద్యమం నడిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి, కేవీపీఎస్ నాయకులు దాసు, బాల్ లింగం, దశరథం ఉన్నారు.

వరి కొయ్యలు కాల్చడంతో దెబ్బతింటున్న భూసారం

- రైతులకు అవగాహన కల్పించడంలో విఫలమవుతున్న అధికారులు



నవతెలంగాణ -నంగునూరు

ఎండా కాలంలో వరి కొయ్యలను కాల్చివేయడం వల్ల భూసారం దెబ్బ తినడంతో పాటు దిగుబడి తగ్గుతుంది. వరికొయ్యలను తగులబెట్టడం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయి. నేలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడమే కాకుండా భూమిలో సారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరిగిపోవడం లాంటి నష్టాలు జరగనున్నాయి. ప్రధానంగా ఎండ కాలంలో కాల్చివేయడంతో భారీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. కొన్నిసార్లు విలువైన ఆస్తులు డ్రిప్, పైప్‌లు, మూగజీవాలు అగ్నికి బలవుతున్నాయి. ఒక్కోసారి మనుషుల ప్రాణాలూ గాల్లో కలుస్తున్నాయి. ఇటీవల నంగునూరు నర్మెట గ్రామంలో రైతు సంబంధించి ఆయిల్ పామ్ తోటలో ఉన్న డ్రిప్ కాలిపోయింది. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా ఉండాలన్నా, నేలను కాపాడుకోవాలన్నా కొయ్యకాళ్లను తగలబెట్టరాదు. వరి కోసిన తర్వాత గడ్డిని కలియదున్నినా సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుంది. భూసారంతోపాటు దిగుబడులు పెరిగి రైతుకు మేలు జరుగుతుంది. గతంలో కంటే ఈసారి మండల వ్యాప్తంగా నీటి నిల్వలో పెరగడంతో చాలా మంది వరి సాగుకు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల వరి సాగు పెరగడం, పశువుల సంఖ్య తగ్గడం వంటి కారణాల వల్ల గడ్డి మిగులుతున్నదని రైతులు చెపుతున్నారు. దాంతో కొందరు అవగాహన లోపంతో కొయ్యకాళ్లను కాల్చడం వల్ల తీరని నష్టం వాటిల్లుతున్నదన్న విషయం రైతులు గ్రహించలేకపోతున్నారు. కొయ్యకాళ్ళు కాల్చి వేయడం వల్ల భూసారం దెబ్బతిని దిగుబడులపై ప్రభావం పడడంతో పాటు, భూమి లోపల ఉన్న అనేక సూక్ష్మ జీవుల వినాశనం జరుగుతున్నదని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

లోపించిన అవగాహన....

రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వాలు అనేక మార్పులు తెస్తున్నప్పటికీ వారికి అవగాహన కల్పించడంలో స్థానిక అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సాగుకుముందే రైతులకు భూసార పరీక్షలు చేయడంతో పాటు పంటల సాగుపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం గ్రామాల వారీగా క్లస్టర్లు విభజించి రైతు వేదికలు ఏర్పాటు చేసింది. గ్రామ గ్రామాన వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించింది. కానీ రైతు వేదికలు రైతులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. రైతులకు ఉపయోగపడని ప్రాంతాల్లో వేదికలు ఏర్పాటు చేయడం వల్ల కొన్ని గ్రామాల్లో అవి నిరుపయోగంగా ఉన్నాయి. వర్షాకాలం సీజన్ ప్రారంభం కాకముందే రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి పంటల సాగుపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

- ఘనంగా టీపిటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట

బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని, టీపిటీఎఫ్ నిరంతరం ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం, అసమానతలకు, అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని రాష్ట్ర నాయకులు జి.తిరుపతి రెడ్డి, యస్ కనకయ్య పొనమల్ల రాములు అన్నారు. టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.మల్లిఖార్జున్ టీపీటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ టీపీటీఎఫ్ ఉద్యమాలకు తల్లి లాంటిదని, అనేక త్యాగాలకు నిలబడి ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించారని అన్నారు. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ నియమించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర కౌన్సిలర్స్ ఆర్ పద్మయ్య, యండి.జమీర్ మొహియుద్దీన్, జానకి రాములు, జె.విష్ణు వర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.సత్యనారాయణ, కె.తిరుపతి, పి.జనార్ధన్ రెడ్డి, కార్యదర్శులు యండి. మహమూద్, పి.సత్యకృష్ణ, ర్యాకం మల్లేశం, జి.శివాజి, నాయకులు జి.సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, యస్.అంజయ్య, గోపాల్ రెడ్డి, కనకయ్య, బి.మహేందర్, బి.రాములు, లింగారెడ్డి, పి.చంద్రశేఖర్, పి.హరికృష్ణ, ఈ.శ్రీకాంత్, భూపాల్ రెడ్డి, యాదగిరి, వెంకటరాజం, అశోక్, బాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, దశరథం, ప్రవీణ్, వై.కనకయ్య వెంకటయ్య దుర్గయ్య పృథ్వీధర్ రావ్, యల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి

- మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టినట్టు మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. బుధవారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నాటికి ప్రస్తుతం ఉన్న 20 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా ఇప్పటి నుంచే గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో భవిష్యత్తులో మరిన్ని వార్డులు పెరిగే అవకాశం ఉందన్నారు. మున్సిపల్ కేంద్రంగా ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు నియోజకవర్గంలోని గ్రామాల నుంచి సర్పంచులు, జడ్పిటిసిలు, ఎంపీపీ, ఎంపీటీసీ, సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు ఆశిస్తున్న వారందరూ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. గతంలో నేను మున్సిపల్ చైర్మన్‌గా ఉండి కొన్ని పనులను చేయడానికి ప్రయత్నం చేసిన గత ప్రభుత్వంలో పని చేసిన కొందరు అడ్డుకున్నారన్నారు. నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ను మోడల్ మున్సిపల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.

ఎరువుల దుకాణాల్లో ఏఓ తనిఖీలు

- కాలం చెల్లిన ఎరువులు, మందులను చూసుకోవాలని సూచన



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని ఎరువుల దుకాణాల్లో కాలం చెల్లిన పురుగుల మందుల నిల్వలున్నాయని, కాలం చెల్లిన పురుగుల మందుల నిల్వలు, శీర్షికతో మంగళవారం 'నవతెలంగాణ' దినపత్రిక వార్తను ప్రచురించింది. వార్తకు స్పందించిన అధికారులు ఏఓ సందతోష్, ఏఎస్ఐ శంకర్‌రావు కలిసి బుధవారం మండలంలోని ఎరువుల దుకాణాల్లో అనుమతుల ధృవీకరణ పత్రాలు, బిల్లులు, నిల్వల వివరాలను తనిఖీలు చేశారు. కాలం చెల్లిన విత్తనాల, పురుగు మందుల నిల్వలను ప్రతి రోజు సరిచూసుకుంటూ వివరాలు నమోదు చేయాలని ఏఓ సంతోష్ నిర్వహాకులను సూచించారు. ఏఈఓ సాయి శంకర్ పాల్గొన్నారు.